
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 16 అక్టోబర్ 2025 16 పేజీలు



## టీఏ, డీఏలుకు
# ఇంకెన్నాళ్లు...

- ఖాకీలకు అందని ఐదు డీఏలు, ఆరు నెలల టీఏలు
- అనేక నెలలుగా ఎదురుచూస్తున్న ఖాకీలు
- నాయకుల రక్షణకు ఖాకీలు అవసరం..
- ఖాకీల అవసరాలు నాయకులకు అక్కర్లేదా..?



2లో





## మహారాష్ట్ర సీఎం ముందు ఆయుధాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టు
# అగ్రనేత మల్లోజుల..

2లో

61మంది అనుచరులు.. ఆరుకోట్ల రూపాయల రివార్డు అందజేత.. భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రభుత్వం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త : మావోయిస్టు పార్టీలో తలెత్తిన వివాదాలతో తనదైన శైలిలో మావోయిస్టు పార్టీ అధిష్టానానికి దిక్కరించి, తన 61మంది అనుచరులతో బుధవారం మావోయిస్టు పార్టీ పొలీట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి అలియాస్ సోను దాదాతో పాటు 61మంది మావోయిస్టు నేతలు, సభ్యులు మహారాష్ట్ర సిఎం దేవేందర్ ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తన ఎకె47 తుపాకిని ఆయన చేతిలో పెట్టి లొంగిపోయారు. తనతో పాటు తన అనుచరులందరూ మావోయిస్టు పార్టీ డ్రెస్‌తోనే ఆయుదాలు అప్పగించి లొంగిపోగా, వారి అందరిచేతిలో భారత రాజ్యాంగ పుస్తకాలను మహారాష్ట్ర ప్రభుత్వం అందించింది. తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్దించదని, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పౌరుని ఓటు హక్కుతోనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని వేదికపై ముఖ్యమంత్రితో పాటు పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజులపై ఉన్న 6కోట్ల రూపాయల రివార్డు ఆరు రాష్ట్రాలలో ఉండడం వల్ల ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆ రివార్డును అప్పగించారు.

# చంపారా? చనిపోయాడా?

- గ్రానైట్ క్వారీలో ఒరిస్సా కార్మికుడు మృతి
- ఘటనపై నోరుమెదపని యాజమాన్యం
- గుట్టుగా మృతదేహం తరలింపు

2లో





2లో

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన
# సీఎం రేవంత్ రెడ్డి

నర్సంపేట, ప్రభాతవార్త : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే దొంతి మాతృమూర్తి స్వర్గీయ కాంతమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం కుటుంబసభ్యులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# మహారాష్ట్ర సిఎం ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల..

### 61మంది అనుచరులు.. ఆరుకోట్ల రూపాయల రివార్డు అందజేత..

### భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రభుత్వం..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త :** మావోయిస్టు పార్టీలో తలెత్తిన వివాదాలతో తనదైన శైలిలో మావోయిస్టు పార్టీ అధిష్టానానికి దిక్కరించి, తన 61మంది అనుచరులతో బుధవారం మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి అలియాస్ సోను దాదాతో పాటు 61మంది మావోయిస్టు నేతలు, సభ్యులు మహారాష్ట్ర సిఎం దేవేందర్ ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల తన ఎకె47 తుపాకిని ఆయన చేతిలో పెట్టి లొంగిపోయారు. తనతో పాటు తన అనుచరులందరూ మావోయిస్టు పార్టీ డ్రెస్‌తోనే ఆయుదాలు అప్పగించి లొంగిపోగా, వారి అందరిచేతిలో భారత రాజ్యాంగ పుస్తకాలను మహారాష్ట్ర ప్రభుత్వం అందించింది. తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సిద్దించదని, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పౌరుని ఓటు హక్కుతోనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని వేదికపై ముఖ్యమంత్రితో పాటు పోలీసు అధికారులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజులపై ఉన్న 6కోట్ల రూపాయల రివార్డు ఆరు రాష్ట్రాలలో ఉండడం వల్ల ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆ రివార్డును అప్పగించారు. మంగళవారం మహారాష్ట్ర గడ్చిరోలిలో ఉదయం నుండి రాత్రి వరకు లొంగుపాటు పర్వాన్ని వెల్లడించడానికి అధికారులు వెనకముందు చేసారు. మరికొంత మంది మావోయిస్టు నేతలు, సభ్యులు వస్తారని వేచి చూసిన గడ్చిరోలి పోలీస్ యంత్రాంగం వారు వచ్చిన తర్వాత ముఖ్య నాయకుల ముందు లొంగుపాటు చూపించాలని అనుకున్నప్పటికి వీలు కాకపోవడంతో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట లొంగుపాటు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. మల్లోజుల వేణుగోపాల్ రావుపై తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఆయన కార్యాకలాపాలు కొనసాగించడంతో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేతగా మల్లోజులపై పలు సంఘటనలు జరిగినప్పటికి ఆరు రాష్ట్రాల పరిధిలో వందకు పైగా కేసులు నమోదు అయినట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు నేత మల్లోజుల వేణుగోపాల్‌ను మహారాష్ట్ర ప్రభుత్వం మీడియా ముందు ప్రవేశపెట్టిన అనంతరం మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్ మాట్లాడుతూ మల్లోజుల వేణుగోపాల్ రావు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడ మావోయిజానికి ఇక చోటు లేదని, నక్సల్స్ రహిత భారత్‌గా కొద్ది రోజుల్లోనే చూస్తామని సిఎం ఫడ్నవీస్ అన్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా వైఖరి సరిగాలేదని పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యపోరు సక్రమైన దారి లేకపోవడంతో అనేక మంది నక్సల్స్ ప్రాణత్యాగాలు చేయవల్సి వచ్చిందని, దాని వల్ల పార్టీకి ఎలాంటి మేలు జరగలేదన్నారు. పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమంటూ పేర్కొంటూ ఆత్మసాక్షిగా అత్యున్నత నిర్ణయానికి వచ్చి కమిటీ పొలిట్ బ్యూరో నుండి వైదొలిగినట్లు మల్లోజుల వేదికపై వెల్లడించారు. ప్రస్తుత తరుణంలో తాజా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం నుండి జనజీవన స్రవంతిలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు పాత కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణానికి చెందిన మల్లోజుల వెంకటయ్య-మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడోవ సంతానం కాగా, రెండోవ సంతానం మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా కొనసాగిన మల్లోజుల కొటేశ్వర్‌రావు అలియాస్ కిషన్‌జీ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. ఆయన స్పూర్తితోనే పార్టీలో అడుగుపెట్టానని మల్లోజుల వెల్లడించారు. 40ఏళ్ల సుదీర్ఘ పొరాటంలో 1981లో అజ్ఞాతంలోకి వెళ్లి ఎటూర్‌నాగారం దళసభ్యుడిగా ఆయుదం చేతపట్టి పార్టీలో అంచలం చెలుగా 40ఏళ్లపాటు పనిచేసారు. 1993లో డికెఎస్ ఎస్‌జెడ్‌సి సభ్యునిగా 1995లో కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2007లో పొలిట్ బ్యూరో సభ్యునిగా ఆయన పనిచేసారు. ఎన్నో ఎన్‌కౌంటర్‌లలో, దాడులలో వేణుగోపాల్ పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. వేణుగోపాల్‌రావు సతీమణి తారక్క కొంతకాలం క్రితమే మహారాష్ట్ర సిఎం ముందు
లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులలో ఎస్‌జెడిసి నాయకులు, డివిజన్ నాయకులు సభ్యులపై ఉన్న రివార్డులను వేదికపై అందించారు.

### మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ.. లొంగుపాటు దిశగా ఆశన్న..

మావోయిస్టు పార్టీలో కొంతకాలంగా చోటు చేసుకున్న అంతర్గత ఆదిపత్యపోరులో ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయాలతో దశాబ్దాల తరబడి ఉద్యమాలలో పనిచేసి, జనజీవన స్రవంతిలో కలుస్తున్న తరుణంలో వేణుగోపాల్ రావు దారిలోనే మరో మావోయిస్టు అగ్రనేత తక్కెల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న గత 40 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకనేతగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన కేంద్ర కమిటీ సభ్యునిగా విధులు నిర్వర్తిస్తున్న తరుణంలో విబేదాలతో బయటకొచ్చిన వేణుగోపాల్ రావు బాటలోనే ఆశన్న ఆయన అనుచరులు డికెఎస్‌ఎస్‌జెడ్‌సి సభ్యులు రాజమన్, రనిత, ఉత్తర బస్తర్ మాడ్ డివిజన్‌లకు చెందిన మరో 70మందికి పైగా మావోయిస్టులు లొంగిపోవడానికి గురువారం సాయంత్రం జగదల్‌పూర్ చేరుకున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్స్ లో ఎమ్మెల్యే దొంతి మాతృమూర్తి స్వర్గీయ కాంతమ్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం కుటుంబసభ్యులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామా, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచందర్ నాయక్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజ్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎసిఎబిక్యూ చైర్‌పర్సన్‌తో సమావేశమైన పెద్దపల్లి ఎంపీ

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఐక్య రాజ్య సమితి అడ్వైజరీ కమిటీ అడ్మినిస్ట్రేటీవ్ అండ్ బడ్జెటరీ క్వషన్స్ (ఎసిఎబిక్యూ) ౹చెర్ పర్సన్ జూలియానా గాస్పర్ రుయాస్, యూఎన్ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ ఫర్ ఫినాన్స్ అండ్ బడ్జెట్ కంట్రోల్ చంద్రమోళి రామనాథ్‌తో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సమావేశం అయ్యారు. ఐక్య రాజ్య సమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు జరిపారు. భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను పునరుద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత వంటి అంశాలపై తమ సూచనలు అందించారు. ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశ స్వరాన్ని మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడిరదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి : కలెక్టర్ ఎం. హరిత

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఎం. హరిత సూచించారు. పత్తి కొనుగోలు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 5 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. గత ఏడాది 2,46,000 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిసిఐ అధికారులు పాల్గొన్నారు

## టీఏ, డిఏలుకు ఇంకెన్నాళ్లు...

### ఖాకీలకు అందని ఐదు డిఏలు, ఆరు నెలల టిఏలు

### అనేక నెలలుగా ఎదురుచూస్తున్న ఖాకిలు

### నాయకుల రక్షణకు ఖాకిలు అవసరం..

### ఖాకీల అవసరాలు నాయకులకు అక్కర్లేదా..?

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** సమాజంలో నిత్యం రక్షణశాఖలో విధులు నిర్వహిస్తున్న ఖాకిలు లేకుండా బయటకు రాని నేతలు ఖాకిల అవసరాలను మాత్రం కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల రక్షణే తమ పరమావదిగా భావించి నిత్యం శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా డేగకన్ను పెట్టి రక్షిస్తుంటే వారికి రావాల్సిన ఐదు డిఏలు, 6నెలల టిఏ, 4సరేండర్‌లు మాత్రం అందడం లేదు. ప్రజల యోగక్షేమాల కొరకు నిత్యం శ్రమించే ఖాకిలకు తీవ్ర నష్టం జరుగుతుందని పలువురు ఖాకిలు నిరాశలో ఉన్నట్లు సమాచారం. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన టిఏలు రద్దవడంతో పోలీస్ శాఖలో పనిచేసే వారికి లక్షల్లో నష్టం వాటిల్లిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమయంలో టిఏలు ఇచ్చి ఉంటే ఇలాంటి నష్టం జరగకపోయేదని వారు అంటున్నారు. మంత్రులు ఉన్న జిల్లాల్లో పోలీస్‌శాఖలో పనిచేసేవారికి సకాలంలో టిఏలు, సరేండర్‌లు పడుతున్నాయని సమాచారం. ముఖ్యమంత్రి పర్యటన చేసే జిల్లాల్లో ముందురోజు టిఏలు విడుదల చేస్తున్నట్లు సమాచారం. డిఏ, టిఏలు ఆలస్యమవడంతో కిందిస్థాయి పోలీస్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాజంలో ఎలాంటి ఆపద వచ్చిన ముందుకు గుర్తుకు వచ్చేది పోలీస్ శాఖ. అలాంటి శాఖలో పనిచేస్తున్న పోలీసులు నేడు డిఏలు, టిఏలు, సరేండర్‌ల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాత్రుళ్లు, పగలు తేడా లేకుండా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేసేదే కేవలం పోలీస్‌లు మాత్రమే. అలాంటిది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూపడం సరైంది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 975మంది పోలీస్ శాఖలో పనిచేస్తున్నారు. ఇందులో కిందిస్థాయి ఉద్యోగులు 760 మంది ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పండుగ వరకు పోలీస్ వారికి చెల్లించాల్సిన డిఏలు, టిఏలు, సరేండర్‌లను తక్షణమే చెల్లించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని వారు కోరుతున్నారు.

## చంపారా? చనిపోయాడా?

### గ్రానైట్ క్వారీలో ఒరిస్సా కార్మికుడు మృతి

### ఘటనపై నోరుమెదపని యాజమాన్యం

### గుట్టుగా మృతదేహం తరలింపు

**ప్రభాతవార్త, నెక్కొండ:** అనుమానస్పద స్థితిలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం నెక్కొండ మండల సమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీలో ఓ కార్మికుడు ఈనెల 11న అనుమానాస్పదంగా మృతి చెందాడు. సదురు కార్మికుడు ఈ నెల 11న తోటి కార్మికుడితో గొడవపడగా అది కాస్తా దాడి వరకూ వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో సదరు కార్మికుడు మృతి చెందాడన్న విషయం ఆ నోటా ఈ నోటా బయటకు పొక్కింది. కాగా కార్మికుడి హత్య వ్యవహారాన్ని గోప్యంగా ఉంచిన యాజమాన్యం ఆఘమేఘాల మీద మృతదేహాన్ని ఒరిస్సాకు తరలించినట్లు సమాచారం. ఓ ప్రముఖ రాజకీయ నాయకుడికి సంబంధించిన క్వారీ కావడంతో ఎలాంటి సమాచారం బయటకు రానివ్వకుండా కొందరు అధికారులు కూడా సహకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిగితే నిజానిజాలు వెలుగుచేసే అవకాశాలున్నాయి.



# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. 17వ డివిజన్ పరిధిలోని అర్హులైన 43మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే తమ నివాసంలో ప్రొసీడింగ్ ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు అమలు చేసిన గృహ లక్ష్మి పథకం క్రింద ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరి చేస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా అపోహాలకు లోను కావద్దని ఆందోళన చెందవద్దని దశల వారిగా ఇందిమ్మ ఇండ్ల ప్రక్రియ కొనసాగుతుందని పేద ప్రజల సొంతింటి కళ నెరవేరడమే కాంగ్రెస్



ప్రజాప్రభుత్వ ధ్యేయమని ఇండ్లను నాణ్యతతో కట్టించి వారి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే ప్రభుత్వ దృడ సంకల్పమని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో ఇల్లు కట్టించిన పాపాన పోలేదని ఆయన విమర్శిస్తూ నియోజకవర్గాల్లో ఎక్కడో అక్కడక్కడ ఏడ్చేకళ్లు తుడిచినట్లుగా వారి పార్టీ నాయకులకే కాంట్రాక్టర్‌లు ఇచ్చి ఇండ్లు నిర్మాణం చేస్తే అవి కట్టిన మూడు నెలలకే మూడు వక్కలుగా పగిలిపోయినయని దీంతో వారి సొంత పార్టీ నాయకులకే లబ్ధి చేకూరిందని ఆయన విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం లబ్ధిదారులకే నాణ్యతగా ఇండ్లు నిర్మించుకోవడానికి నేరుగా వారి ఎకౌంట్లల్లో డబ్బులు



వేస్తుందని ఇండ్ల మంజూరి కోసం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఎలాంటి ప్రలోబాలకు, పైరవీలకు తావు లేదని ఇందులో ఎవరికి ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు గాని, నాయకులకు గాని, ఎవ్వరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని ఎవరైనా తీసుకుంటే లబ్ధిదారులు తమకు తెలియజేయాలని వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరిక చేశారు. ఇండ్ల ప్రొసీడింగ్ ప్రతులను తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఆదర్శకులుగా నిలువాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామాల్లో ధాన్యంకొనుగోలుకేంద్రాలు ప్రారంభం

*జనగామ టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

నేడు (గురువారం) జనగామ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జనగామ మండలంలోని వెంకిర్యాల, గానుగుపహాడ్, ఎర్రగొల్లపహాడ్, వడ్లకొండ, పెద్దపహాడ్ గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా



ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ పాలకవర్గ సభ్యులు, పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, జిల్లా, మండలంలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# చట్ట వ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-భూపాలపల్లి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో పేకాటపై ఉక్కుపాదం**

**-తాడిచర్ల అటవీ ప్రాంతంలో పేకాల స్థావరంపై దాడులు**

**-పేకాట దాడిలో 10 మంది అరెస్ట్, రూ.50,500నగదు స్వాధీనం**

*మల్హర్‌రావు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి టాస్క్‌ఫోర్స ఆధ్వర్యంలో నిర్వహించిన పేకాట దాడిలో 10 మందిని అరెస్ట్ చేసి, రూ.50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ బృందంతో



కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిచర్ల అటవీ ప్రాంతంలో దాడిని నిర్వహించడం జరిగిందని తెలిపారు. నమ్మదగిన సమాచారం ఆధారంగా జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.50,500 నగదు, 10 మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక షిఫ్ట్ డిజైర్ కారు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం నిందితులు, స్వాధీనం చేసుకున్న వస్తువులు కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..జిల్లాలో చట్టవ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతింటున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో చెడు మార్గాలను ఎంచుకోవడం ఆందోళనకరమన్నారు. కష్టపడి సంపాదించినదే నిలుస్తుందని తెలిపారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని పోలీసులకు అందించి సహకరించాలని కోరారు.

# అక్రమ ఇసుకరవాణాపై ఉక్కుపాదం మోపుతున్న అధికారులు


**- ఇసుకరవాణా చేస్తున్న 14ట్రాక్టర్ల సీజ్**

**- "వార్త" కథనంపట్ల స్పందన**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇసుక అక్రమ రవాణాపై సోమవారం ప్రచురితమైన "వార్త" కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ కన్నెర్ర చేసి డంప్‌చేసిన ఇసుకను ఎమ్మార్వో కార్యాలయానికి తరలించిన విషయం విధితమే. దీంతో పోలీసులు కూడా అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతూ బుధవారం జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐలు రాజన్‌బాబు, సాంబిరెడ్డి సిబ్బందితో కలిసి పక్కా సమాచారం మేరకు జనగామ మండలం యశ్వంతాపూర్ వాగు, వడ్లకొండ శివారులోని వాగులో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుక లోడ్‌చేస్తుండగా సిబ్బందితో కలిసివెళ్లి ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈసందర్భంగా అక్రమంగా రవాణా చేస్తున్న 14ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేసి ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై కేసునమోదు చేసినట్లు సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. కాగా, జిల్లాకేంద్రంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్న విషయాన్ని "వార్త" జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లాప్రజలు స్పందించి అక్రమ ఇసుకదందాపట్ల అధికారులు ఉక్కుపాదం మోపడం, ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేయడంపట్ల వార్త దినపత్రికకు ధన్యవాదాలు తెలియచేశారు.








# రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు పొనుగోడు విద్యార్థి

*గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు మండలంలోని పొనుగోడు పాఠశాలకు చెందిన అంగోత్ ఈశ్వర్ ఎంపికయ్యాడు. మండల, జిల్లా స్థాయి పోటీల్లో తన ప్రతిభ ప్రదర్శించిన ఈశ్వర్ ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి రాష్ట్ర క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అర్జున్‌రావు



తెలిపారు. కాగా ఈశ్వర్‌ను ఎమ్మీఓ రవికుమార్, పూర్వ హెచ్‌ఎం ఫూల్‌సింగ్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

దామరవంచ గురుకులం నుండి.....

మండలంలోని దామరవంచలో నిర్వహిస్తున్న గిరిజన బాలుర గురుకులం నుండి కూడా విద్యార్థులు జిల్లా, జాతీయ స్థాయిలకు ఎంపికైనట్లు గురుకులం ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. గురుకుల కళాశాల విద్యార్థి జె చరణ్ కబడ్డీ పోటీలలో తన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్‌జిఎఫ్ క్రీడల్లో గురుకుల పాఠశాలకు చెందిన టి భవానీదీక్షిత్, ఆర్ భానుప్రసాద్‌లు కబడ్డీ, వాలీబాల్‌లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వీరిని వైస్‌ప్రిన్సిపాల్ బి రాజమౌళి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నాన్ బెయిలబుల్ వారెంట్‌పై నిందితునికి రిమాండ్

## -టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి

*మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ పట్టణ పరిధిలో 2020లో భూతగాదా విషయంలో పిర్యాదుదారులను కొట్టి గాయపరిచిన కేసులో నిందితునిగా ఉన్న మాదాసు కార్తీక్ పై విచారణ జరుగుతున్న సదరు కేసులో న్యాయస్థానం జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ మేరకు నిందితున్ని అరెస్ట్ చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి




తెలిపారు. నిందితున్ని కోర్టులో హాజరుపరుచగా కోర్టు ఆదేశాల ప్రకారం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా కేసు సంబందిత విషయాల్లో కోర్టుకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గైర్హాజరైతే వారిపట్ల న్యాయస్థానం నుండి నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు.

# పోలీస్ విదులకు ఆటంకం కలిగించిన వ్యక్తికి రిమాండ్

*మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ శివారు శనిగపురంలో ఈ నెల 10న రూరల్ ఎస్సై దీపిక తన సిబ్బందితో వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హజారియా తండాకు చెందిన బానోత్ సుమన్ అనే వ్యక్తి తాగిన మైకంలో పోలీసులతో దురుసుగా ప్రవర్తించి విదులకు ఆటంకం కలిగించడంతో అతన్ని అరెస్ట్ చేసి నాన్ బెయిలబుల్ వారెంట్‌పై నిందితునికి రిమాండ్ విదించినట్లు మహబూబాబాద్ రూరల్ ఎస్సై కే. రవికిరణ్ తెలిపారు.

# పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

*చిల్పూర్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చిల్పూర్ మండలంలోని కరుణాపురం జాతీయరహదారి సమీపంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు...వరంగల్‌జిల్లా గీసుకొండ మండలం బొడ్డుచింతలపల్లి గ్రామానికి చెందిన కేదాసి ప్రశాంత్ (30) అనే యువకుడు చిల్పూర్ మండలంలని కరుణాపురం జాతీయ రహదారికి సమీపంలో పురుగుల మందుసేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కాగా, మృతుడి తండ్రి సంతోష్ తన కుమారుడి మృతి అనుమానాస్పదంగా ఉందని పోలీసులకు ఫిర్యాదుచేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపారు.

# ప్రభుత్వం పశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుంది

-జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు
-పాడి పశువుల ఆరోగ్య రక్షణలో కీలక అడుగు..
-మహదేవపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ రాజబాపు
-గాలికుంటు వ్యాధి(ఎఫ్ఎండి) టీకా కార్యక్రమం ప్రారంభం..
-మండలానికి 12 వేల డోసులు సరఫరా చేయబడినట్లు వెల్లడి



**మహదేవపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలో నెలరోజుల పాటు ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండి) టీకా కార్యక్రమం బుధవారం నుండి నవంబర్ 14, 2025 వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమం జాతీయ జంతు వ్యాధి నియంత్రణ కార్యక్రమం (ఎన్ఏడిసిపి)లో భాగంగా అమలవుతోందన్నారు. కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ మండలానికి సుమారు 12 వేల డోసులు సరఫరా చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకి మండలం మొత్తం మీద మూడు టీంలు ఏర్పాటు చేసి వ్యాధి నివారణ టీకాలు వివిధ గ్రామాలలో చేయబడతాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.రాజబాపు పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి చాలా వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని, ఇది పశువుల పాల ఉత్పత్తి, ప్రజనన సామర్థ్యం తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక నష్టాలు కలిగిస్తుందన్నారు. ప్రతి ఆరు నెలలకు టీకా వేయించడం ద్వారా దీన్ని నివారించ వచ్చున్నారు. ప్రతి రైతు తన పశువులకు టీకా వేయించి పశు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎఫ్ఎండి టీకా ఉచితం అని, సురక్షితం, శాశ్వత నివారణ మార్గం అని తెలిపారు. మనందరం కలిసి మహదేవపూర్ మండలాన్ని పాదముఖ వ్యాధి రహిత మండలం గా మార్చుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ కోట రాజబాపు, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. రాజబాపు పర్యవేక్షణలో రైతులకు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, టీకా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా కల్పించారు.

చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..' 'పశువుల ఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం అని అన్నారు. ప్రతి రైతు తన పశువులకు సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించి, ఉత్పత్తి పెంచుకోవాలి" అన్నారు.

ఈ సందర్భంగా కోట రాజబాపు మాట్లాడుతూ.."ప్రభుత్వం పశు ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని తెలిపారు. పశువుల ఉత్పత్తి సామర్థం పెంచడం, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి టీకా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. అందరూ సక్రమంగా పాల్గొనాలి అన్నారు. పశు ఆరోగ్యం అంటే రైతు ఆర్థిక ఆరోగ్యం అని అన్నారు. సమయానికి టీకా వేయించడమే వ్యాధిని ఎదుర్కొనే ఉత్తమ ఆయుధం అని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకా అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 185 ఎద్దులు, ఆవులకి మరియు 65 గేదెలకు ఈ వ్యాక్సిన్ వేయడం జరిగింది. శాఖ సిబ్బంది గోపాలమిత్రలు, మైత్రి, వివిధ గ్రామాల పాడి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదవారికి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

-ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన గ్రంథాలయ చైర్మన్ రాజబాబు



**మహదేవపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త** మహదేవపూర్ మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహదేవపూర్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నూతన ఇంటి నిర్మాణానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, మహదేవపూర్ మండల పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డిలు బుధవారం ముగ్గు పోశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పేదవారికి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ ఇర్షాద్, బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు అస్రర్ ఖురేషి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసపల్లిలో పత్తి పంట ప్రదర్శన..

**కాటారం, అక్టోబర్ 15 ప్రభాతవార్త** కాటారం మండలంలోని శ్రీనివాసపల్లి గ్రామ రైతు గొడిశెల రాజిరెడ్డి యొక్క పత్తి చేనులో నాథ్ బయోజీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో నాథ్ సంకేత్ బిజీ-2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ నాంపల్లి తిరుపతి, ఏజీఎం శివప్రసాద్ రావు మాట్లాడుతూ..నాథ్ సంకేత్ బిజీ-2 హైబ్రిడ్ పత్తి ఈ సంవత్సరం అధిక వర్షాలతో వచ్చే తెగుళ్లను తట్టుకొని నిలిచింది అని అన్నారు. అలాగే గులాబీ రంగు పురుగు, రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందన్నారు. ఈ పత్తి పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనగా కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి, డీలర్లు జాడి శ్రీధర్, కంపెనీ ప్రతినిధి ఎంఓ ఇప్పలపల్లి దేవేందర్ పాల్గొనడం జరిగింది.



## నేడు రేగొండ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచి నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చుటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చుడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. ఈ సదస్సులో భూపాలపల్లి టౌన్, భూపాలపల్లి రూరల్, గణపూర్(ములుగు), రేగొండ మరియు గోరికొత్తపల్లి మండలాల ప్రజలు ఫిర్యాధులు ఇచ్చుకోవచ్చు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

## టిఆర్ఎస్ పార్టీ వార్డ్ కమిటిల ఎన్నిక

**భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**




భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ వార్డ్ కమిటీలు భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాలమేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఖాసీంపల్లి 13 వ వార్డ్ అధ్యక్షులుగా మామిడి కుమార్, జంగేడు 14 వ వార్డ్ అధ్యక్షులుగా దొంగల రమేష్, 01 వ వార్డ్ అధ్యక్షులుగా జాడి అశోక్, 02 వ వార్డ్ అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్, 15 వ వార్డ్ అధ్యక్షులుగానోముల అశోక్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో అర్బన్ పార్టీ అధ్యక్షులు కటకం జనార్ధన్,పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ యాదవ్, మాజీ మున్సిల్ చైర్మన్స్ సెగ్గం వెంకటరాణి సిద్దు, బండారి రవి, 13 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ మంగళపల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి బీబీ చారి, 14 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ దార పూలమ్మ, కో ఆప్షన్ మెంబెర్ దొంగల ఐలయ్య, 02 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, జిల్లా సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి, పోలవేణి అశోక్ ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహదేవపూర్(పలిమెల), అక్టోబర్ 15 ప్రభాతవార్త**

పలిమెల మండలం సర్వాయిపేట, పెద్దంపేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నేడు గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కేవి లైన్‌కు దగ్గరలో ఉన్న చెట్ల కొమ్మలను నరకడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత రైతులు ,విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి

**మహదేవపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామానికి చెందిన ముద్దం ఓదెలు(50) అనే గొర్రెల కాపరి ఈనెల 13న గొర్రెలు కాయుటకు ఎనుకపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని పెద్దవాగు వైపు వెళ్లి అక్కడ మద్యం తాగి తోటి గొర్రెల కాపారులతో ఇంటికి వెళ్తా అని చెప్పి బయలు దేరి సాయంత్రం అయినా ఇంటికి వెళ్ళ లేదు అని తెలిపారు. మృతుడి గురుంచి అతడి కుటుంబ సభ్యులు తిరుగుతుండగా బుధవారం మృతుడు పెద్దవాగులో చనిపోయి గ్రామస్థులకు కనిపించాడని, మృతుడు తాగిన మైకంలో పెద్ద వాగు దాటుతూ ప్రమాదవశాత్తు వాగులో మునిగి చనిపోయాడని మృతుడి తల్లి ముద్దం గట్టక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై-2 సాయి శశాంక్ తెలిపారు.

## స్వామి వారి హుండీ ఆదాయం రూ.31,64,858

**మహదేవపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క హుండీలను పర్యవేక్షణాధికారి నందనం కవిత ఆధ్వర్యంలో లెక్కించారు. నాలుగు నెలల 12 రోజులకు 31,64,858 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎస్.మహేష్, యూనియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీవల్లి సేవా ట్రస్ట్ కరీంనగర్, నరసింహ సేవా సమితి హైదరాబాద్, సభ్యులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రాజయ్య కుటుంబానికి పరామర్శ

**మహాముత్తారం, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

మహాముత్తారం(అడవిముత్తారం) పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ తండ్రి దేసిని పాపయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లింగమల్ల దుర్గయ్య, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, కాంగ్రెస్ నాయకులు చీటూరి అశోక్, బుర్రి నర్సయ్య గౌడ్‌లు పరామర్శించారు.



# శాస్త్రీయ విద్య విధానానికి ఉద్యమిద్దాం

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమిద్దామని రైతు సంఘం జాతీయ నాయకులు సింగతి సాంబయ్య అన్నారు. బుదవారం ర్యాలీని ప్రారంభించారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ వరంగల్ జిల్లా ప్రథమ మహాసభల సందర్భంగా బుదవారం నర్సంపేట పట్టణంలోనీ అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డఫ్పోడిల్స్ స్కూల్ ఆడిటోరియం కామ్రేడ్ సింగతి రాజ్యమల్లు సభ ప్రాంగణంలో బహిరంగ సభను నిర్వహించారు. ఈ బహిరంగ సభకు యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సమ్మెట వర్షన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా రైతు




సంఘం జాతీయ నాయకులు సింగతి సాంబయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో అంబానీ ఆదానీలకు అడవుల్లో ఉన్నటువంటి సంపదను దోచిపెట్టడానికి అడవుల్లో నివసిస్తున్న గిరిజనులను మావోయిస్టుల పేరుమీద దారుణ హింసకాండ చేస్తూ ఈ మోదీ ప్రభుత్వం రాక్షస ఆనందాన్ని పొందుతుంది మరోవైపు పాకిస్తాన్ వారు మనదేశంలోకి చొరబడి మన దేశ ఆర్మీ ని చంపుతుంటే, మోడీ పాకిస్తాన్ వారిపై తిరిగి దండయాత్ర చేయలేక అమెరికా వాళ్ళ కాళ్ళకి తలొగ్గి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇది బిజెపి పార్టీ గుర్తించకపోయినా, దేశ ప్రజలు గుర్తించినటువంటి విషయం ఏమిటంటే ఇది కేంద్ర పాలనకు సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కుమ్మక రవి, జిల్లా నాయకురాలు స్నేహ, రమ్య, సాత్విక్, రమేష్, రవి, వెంకటేష్, మహేష్, మహేందర్, గణేష్, మండలం నాయకులు యుఎస్ఎఫ్ఐ వెంకటేష్, రమేష్ తదితరులు సుమారు 500 మంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛభారత్

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ కళాశాల కార్యక్రమాన్ని ప్రారంభించామని ఇందులో భాగంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తమ యొక్క పరిసరాలను, తరగతి గదులను మాసంలో ఒక్కసారైనా శుద్ధికరించుకోవాలని అదేవిధంగా తమ ఇంటి




పరిసరాలను, ఊరుని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇందుకుగాను విద్యార్థులు తమ గ్రామాలలో చైతన్యాన్ని కలిగించాలని కోరుకుంటూ కళాశాల తెలుగులో పెరిగిన పిచ్చి మొక్కలను, తరగతి గదులను శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ కళాశాల స్వచ్ఛత అందరి బాధ్యత అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి డాక్టర్ రాజీరు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్ అధ్యాపకులు డాక్టర్ ఎమ్.సోమయ్య, ఎస్ రజిత, రుద్రాణి, డాక్టర్ బి.గాయత్రి, డాక్టర్ బద్రు భూక్య, డాక్టర్ పూర్ణచందర్, వీరన్న, పిడి రమేష్, గ్లోరీ, మాధవి, నిజాం, దేవేందర్, రాకేష్, దివ్య, సతీష్, స్వప్న, మరియు విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓంకార్ 17వ వర్ధంతిని జయప్రదం చేయండి

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి నర్సంపేట పార్టీ కార్యాలయ ఆవరణలో ఈనెల 17 శుక్రవారం జరుగుతుందని ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. బుదవారం దుగ్గొండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ



కమ్యూనిస్టు దిగ్గజ అమరజీవి మద్దికాయల ఓంకార్ రైతాంగ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణరెడ్డి తదితరులతో కలిసి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలిగా ప్రఖ్యాతిగాంచారని, సాయుధపోరులో వారి తెగింపు వ్యూహాలు, మరుపురాని ఘటనలు ఎన్నో ఉన్నాయని, వారి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ 17వ వర్ధంతి సందర్భంగా అవినీతి నేరమయ ధనమయ రాజకీయాలకు వ్యతిరేకంగా సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. కావున పార్టీ శ్రేణులు, మేధావులు, యువతి యువకులు, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఓంకార్ గారికి ఘనంగా నివాళి అర్పించాలని కోరారు.

# పలు గ్రామాల్లో లంబాడ జేఏసీ కమిటీల ఏర్పాటు

చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని పలు గిరిజన తండాలు, గ్రామాల్లో లంబాడ జేఏసీ నూతన కమిటీలను బుదవారం ఏర్పాటు చేశారు. డివిజన్ జేఏసీ కన్వీనర్ డా.జాటోతు ఉదయ్‌సింగ్, కో కన్వీనర్ ఆంగోతు భద్రయ్య ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బోడ మురళీనాయక్ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఏర్పాటు చేశారు. చంద్రుతండాలో అధ్యక్షులుగా దారావత్ రమేష్, ఉపాధ్యక్షులుగా బానోతు నవీన్, గుగులోతు కిరణ్, ప్రధానకార్యదర్శిగా బోడ సురేష్, కోశాధికారిగా లావణ్య బాలు, కార్యదర్శిగా బాదావత్ లాలు, ముఖ్య సలహాదారులుగా జాటోతు సేవ్య, బానోతు జవహర్‌లాల్‌లు ఉన్నారు.

**–శంకరంతండాలో....**



అలాగే శంకరంతండా గ్రామంలో అధ్యక్షులుగా అజ్మీర వెంకటేష్, ఉపాధ్యక్షులుగా హలావత్ నవీన్, ప్రధాన కార్యదర్శిగా జాటోతు ప్రశాంత్, కార్యదర్శిగా భూక్య రమేష్, కోశాధికారిగా జరుపుల నవీన్, ముఖ్య సలహాదారులుగా భూక్య శ్రీను, అనిల్, సుధాకర్, రమేష్, వాలు, విజేందర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య రవీందర్, భూక్య బాలు, రమ్మి, శోభన్, సోమన్న, అజిత్ తదితరులు ఉన్నారు.

## పరిశుభ్రత పాటిస్తేనే అంటువ్యాధులు దూరం



చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తరుచుగా పరిశుభ్రత పాటిస్తేనే వివిధ రకాల అంటువ్యాదులు ఇచ్చే అవకాశం లేదని బోజర్వు పాఠశాల హెచ్ఎం ఎర్ర రవీందర్ అన్నారు. గ్లోబల్ అండ్ వాషింగ్ డే సందర్భంగా పాఠశాలలో బుదవారం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రిములు, కీటకాలు వంటివి నిత్యం మన చుట్టు ఉంటాయన్నారు. వాటి భారిన పడకుండా మనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. దీనిపై విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి అవగాహన పెంచుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి తెలంగాణ జాగృతి యూత్ రాష్ట్ర కార్యదర్శి పదవి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి అత్యంత నమ్మకస్తుడిగా, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా నిబద్ధతతో, నిజాయితీతో పని చేసిన తడిగొప్పుల మల్లేష్‌కి తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. తెలంగాణ జాగృతిలో నియోజకవర్గ, జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన అనుభవాన్ని గుర్తించి, తాను సంస్థకు చేస్తున్నటువంటి సేవలను గుర్తుంచుకొని మల్లేష్‌కి యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించాలని వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత నిర్ణయించారు. తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మల్లేష్ మాట్లాడుతూ నేను సంస్థ యొక్క ఆశయాలకు అంకితమై తెలంగాణ యువత సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తానని సమాజ నిర్మాణంలో యువత కీలకంగా ఉండి సమసమాజ నిర్మాణ పథంలో మార్గదర్శకులుగా ముందు నడుస్తానని తెలిపారు. ఈ పదవిలో నియమించిన కల్వకుంట్ల కవితకి, నవీన్ ఆచారికి, శివారెడ్డికి, శ్రీకాంత్ గౌడ్‌కి, జితేందర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్14 సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందిన నర్సంపేట కబడ్డీ క్రీడాకారుడు బాదావత్ వెంకటేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 16,17,18వ తేదీలలో సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. స్టేడియం నర్సంపేట నుండి శిక్షణ పొంది రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన వెంకటేష్, స్టేడియంలో ప్రతిరోజు క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నటువంటి స్టేడియం నర్సంపేట ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్‌లకు జిల్లా యువజన, క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్ సత్యవాణి అభినందనలు తెలియజేశారు.

## 18న బంద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ఈ నెల 18న జరగబోయే బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు కోరారు. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, బిసి జేఏసి కో చైర్మన్ దాసు సురేష్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుపై బీసీ సంఘాలు అన్ని కలిసికట్టుగా ముందుకు వచ్చి బీసీ మేధావులు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు విద్యార్థులు యువకులు రైతులు ప్రభుత్వ రిటైర్మెంట్ ఉద్యోగస్తులు అందరూ ఏకతాటి పైకి వచ్చే గత 70 సంవత్సరాలుగా అగ్రవర్ణ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని ఏలుతూ వస్తున్నారు . ఇకనైనా బీసీలంతా మేలుకొని బీసీల హక్కులకై పోరాటం చేయవలసినదిగా యువత మేల్కోవలసినదిగా మేధావి వర్గం అండగా నిలవాలని సీనియర్ సిటిజన్స్ కూడా ఈ యొక్క బందులో పాల్గొనాలని తాత ముత్తాతల నుంచి అణిచివేతకు గురైన బీసీలు ఇకనైనా మనకోసం మన పిల్లల కోసం మన భవిష్యత్తు కోసం పోరాడి తెగించి మన హక్కులను సాధించుకోవలసినదిగా తెలంగాణ రాష్ట్రాన్ని బందు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు కడారి రాజు యాదవ్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు రామగిరి వీరేందర్ నరసింహ రిక్షా సంఘం నాయకులు అమాలి కార్మికులు పాల్గొన్నారు.

# పోషణ లోపం లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

-మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ రాధిక రెడ్డి

-కస్తూరిబాలో ఘనంగా పోషణ మాసం వేడుకలు





**మల్హర్‌రావు, అక్టోబర్ 15, ప్రభాతవార్త** పోషణ లోపం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని మహదేవపూర్ ఐసిడిఎస్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం లోని గాదెంపల్లిలో గల కస్తూరిభా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోషక విలువలతో కూడిన వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పదార్థాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. సీడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ.. పోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదన్నారు. ప్రతి అంగన్‌వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవన్నారు. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి 'పోషణలోపం లేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని' పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీడిపిఓ రాధిక రెడ్డితో పాటు కస్తూరిభా ఎస్ఓ భవాని, తాడిచర్ల, గంగారం సెక్టార్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మీ, వీణ, ఎన్‌జీఓ సమ్మయ్య, పోషణ అభియాన్ స్వప్న, ఏఎన్ఎంలె, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

ఆరుగురు వ్యక్తుల అరెస్టు. " రూ 2 వేల నగదు స్వాధీనం

**.చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** మండలంలోని జూకల్ గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై గురువారం రాత్రి దాడులు చేసినట్లు చెప్పారు. దాడుల సందర్భంగా గ్రామానికి చెందిన కావాటి రాజు, సూర లక్ష్మణ్, తోట శ్రావణ్, సూర శ్రీకాంత్, తోట బిక్షపతి, శ్రీగిరి రవీందర్ లను పట్టుకొని అరెస్టు చేసినట్లు చెప్పారు. 52 పేక ముక్కల తో పాటు, రూ రెండువేల నలదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. దాడుల్లో కానిస్టేబుల్స్ ఇస్లావత్ జానీ, నాగరాజు, సందీప్ ఉన్నారు.

# జాతీయ పురస్కారం అందుకున్న భాస్కరాచారి

చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన శృంగారపు భాస్కరా చారి తెలుగు వెలుగు మహా నంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. భాస్కరాచారి గత 30 సంవత్స రాలుగా జర్న లిస్ట్ గా పని చేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. తన సేవలను గుర్తించి, అవార్డుకు ఎంపిక చేసినట్లు భాస్కర చారి తెలిపా రు. ఈ మేరకు బుధవారం హై దరాబాదులోఏర్పాటు చేసిన అంతర్జాతీయ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక ఉత్సవా ల్లో బీసీ కమి షన్ మాజీ సభ్యు లు వకలాభరణం కృష్ణమో హన్, బండ కార్తికేయ రెడ్డి , మండల అరుణ బాబు, వేములవాడ మధు సూదన్, పొన్నగంటి శ్రీనివాస చార్యులు చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు . భాస్కరా చారి ని నిర్వా హకులు ఘనం గా సత్కరించి శాలువాల తో ఘనంగా సన్మానించి, జ్ఞా పికను అందజేశారు. ఈ సంద ర్భంగా నిర్వా హకులకు భాస్క రాచారి కృత జ్ఞతలు తెలిపారు.

# 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :*




బీసీ రిజర్వేషన్ల అమలుకోసం ఈ నెల 18న తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పిలుపునిచ్చారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాకతీయ విశ్వవిద్యాలయం పూలే ప్రాంగణంలో పాస్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఈనెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్రబంద్‌లో సబ్బండ వర్గాలు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని, అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి రిజర్వేషన్ అమలుకు అడ్డంకులు సృష్టించరని విజ్ఞప్తి చేశారు. ఈ బంద్‌లో రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు, కులసంఘాలు పాల్గొని ఐక్యత చాటినప్పుడే రిజర్వేషన్ వ్యతిరేకుల్లో వణుకు పుడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు బోళ్ల వీర ప్రతాప్, డాక్టర్ వంగల సుధాకర్, నీలం ప్రనూప్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంకింద ఉన్నత విద్యకోసం విదేశాలకి పంపే విద్యార్థుల సంఖ్యని ప్రతీసంవత్సరం 300నుండి 700కి పెంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు కృతజ్ఞతలు తెలియజేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో దారబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా విదేశాలకి పంపే బీసీవిద్యార్థుల సంఖ్యను వారికి ఇస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని పెంచాలని చేసిన ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ 56శాతం ఉన్న బీసీలకి 134కులాల నుండి లబ్దిదారుల సంఖ్యను కనీసం 1000 కైనా పెంచితే బాగుండదని అభిప్రాయపడినారు. బీసీ నాయకులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఈ పథకం క్రింద ఎంబీసీలను, సంచార జాతుల విద్యార్థులను అధికంగా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత ఆధారంగా ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ ఎంబీసీల కార్పొరేషన్ మాదిరిగానే సంచార జాతుల కార్పొరేషన్ ని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ అక్టోబర్ 18న జరిగే బంద్ ఫర్ జస్టిస్‌ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సోమిడీ అంజన్‌రావు, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, తెలంగాణ కొమరయ్య, చాపర్తి కుమారస్వామి, చిన్నాల యశ్వంత్‌యాదవ్, డేనియల్, కేదలప్రసాద్, పాల రవి, ఐతం నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా పారిశుద్యం

– రోడ్లపై వెదజల్లుతున్న దుర్గంధం

– పట్టించుకోని అధికారులు



**రఘునాథపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** రఘునాథపల్లి గ్రామ పంచాయతీలో పారిశుద్యం కరువైంది. కొన్ని నెలలుగా డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతుంది. ఊరుగొప్ప పేరుదిబ్బ అన్న చందంగా అధికారుల పనితీరు కనిపిస్తుంది. ఫలితంగా ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. రోడ్లపై మురుగునీరు పారడంతో రోగాలను వెదజల్లుతున్నాయి. పంచాయతీలో పెద్దఎత్తున పరిశుధ్య కార్మికులు ఉన్నప్పటికీ ఈ మోరిని పట్టించుకున్న దాఖలాలు లేవు. కేవలం ప్రధానవీధులపైన మాత్రమే దృష్టి మళ్లించిన పారిశుధ్య కార్మికులు, పంచాయతీ అధికారులు గ్రామంలోని పలువాడల్లో దృష్టి సారించక పోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. పంచాయతీలోని నాలుగో వార్డులో గత కొంతకాలంగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ప్రజలు దవఖాన బాట పట్టాల్సిందే. దీనికితోడు ఇటీవల ఓకాంట్రాక్టర్ నిర్మించిన డ్రైనేజీ కూలి పోవడంతో కూడా మరికొంత ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వం పారిశుద్ధంపై ప్రత్యేకదృష్టి సారించి రోగాలు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆదిశగా కృషి చేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే దృష్టి సారించి డ్రైనేజీలను క్లీన్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేసిన పశువైద్యాధికారి



**రఘునాథపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త :** జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆవులు, గేదెలు, బర్రెలకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను బుధవారం మండలకేంద్రంలోని పశువైద్యకేంద్రంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అసిఫా ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి డిస్ట్రిక్ వెటర్నరీ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ రావు, డిస్ట్రిక్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దేవేందర్ హాజరై పశువులకు టీకాలు వేసి, పశువుల హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించారు.

# ప్రతి రైతు పాడి పశువులను సంరక్షించుకోవాలి..



**కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని గొల్లవాడలోని పశువులకు, మేకలకు గాలికుంటు వ్యాధి వాక్సిన్ వేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల– సమ్మయ్య మాట్లాడుతూ..రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువులు రైతులకు ప్రధాన జీవన ఆధారాలు అని అన్నారు. పాడి గేదల వలన రైతులకు ఆదాయం వస్తుంది అని అన్నారు. ఆ గేదలను , మేకలను సంరకంసుకోవాల్సిన బాధ్యత రైతులదే అని అన్నారు. ఈ సీజనల్ వ్యాధుల బరికాకుండా గాలికుంటు వ్యాక్సిన్ ప్రతి పశువుకు వేయించాలని రైతులకు సూచన చేశారు. అలాగే గ్రామాలలోకి పశు వైద్యాధికారులు సిబ్బంది వ్యాక్సిన్ వేయడానికి వచ్చినప్పుడు రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, గద్దం కొమురయ్య యాదవ్, పయ్యావుల పర్వతాలు యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, పయ్యావుల నరేష్ యాదవ్, మారుపాక రాజేంద్రప్రసాద్, పశువైద్యాధికారి రమేష్ నాయక్, తుంగల రాజశేఖర్, అక్రమ్,పాల్గొన్నారు.

# యూనివర్సిటీ మహిళా కళాశాలలో ఎంబీఏ ఎంసీఏకు స్పాట్‌అడ్మిషన్లు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

తెలంగాణ ఐసెట్-2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, సుబేదారి, యూనివర్సిటీ కళాశాల (మహిళల)లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కొన్ని సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్, 2025 నుండి 21 అక్టోబర్, 2025 వరకు స్పాట్ అడ్మిషన్‌కోసం ఈ కళాశాలలో హాజరు కావచ్చునని, సీట్ల ఖాళీల వివరాలు కళాశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు టీజీఐసెట్- 2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..
ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన
మంత్రి సీతక్క...





**ప్రభాతవార్త ఏటూరునాగారం అక్టోబర్ 15:** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు బుధవారం మంత్రి సీతక్క శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ప్రతి పేదవాడికి ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల కోసం గతంలో ఖబ్రస్తాన్ లకు ప్రహారీ గోడ లను నిధులు ఇచ్చామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇండ్లుమొదటి విడతలో ఏటూరు నాగారం మండల కేంద్రంలో 140 ఇండ్లు మంజూరి చేసామని రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సంవత్సరానికి 1000 ఇండ్లు మంజూరు చేసిన ఈ పరిస్థితి ఏర్పడేది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల లోపే 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం మాజీ జెడ్పికో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం మాట్లాడుతూ మంత్రి సీతక్క పదవి ఉన్నా లేకున్నా ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకుకోటి యాభై లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసినందుకు మంత్రి సీతక్కకుముస్లిం సోదరులందరీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# మేడారంలో ప్రారంభమైన విద్యుశాఖ పనులు

జాతర ఏరియను ఏడు క్లష్టర్లు గా చేసి పనులు,,
హజరైన ఎన్టిడిసి ఎల్ డైరెక్ట ర్లు,ఉన్నతాదికారులు,,
గతం వలె ముందస్తుగా కావాలని అదికారులు ఆత్రుత,,



**మేడారం ప్రభాతవార్త (అక్టోబర్ 15)** మహజాతర సమీపిస్తుంది భక్తులకు మెరుగయిన విద్యుత్ వెలుగులు ఇవ్వాలని ఆశాఖ ఉన్నతాదికారులు నిశ్చ యించారు. అందుకుకోసం పనులు చేట్టెందుకు పటిష్టచర్యలను చేపట్టారు, మేడారాన్ని సందర్సించి పనులను చేపట్టెందుకు భుమిపూజ చేసిపనులు ప్రారంభించారు ఎన్పిడిసిఎల్ డైరెక్టర్లు ఉన్నతాదికారులు, హజరైనారు,జాతర పరిసరాల్లో స్తంభాలను నాటి తీగెలను నిగ్గేపనులను ప్రారంభించారు. వచ్చెజాతరకు కూడ విద్యుత్ శాఖపనులె ముందస్తుగా మొదలయినాయి,, విద్యుత్ పనులు, ఏరియాను ఎనిమిది క్లష్టర్లుగా చేసి క్లస్టర్లవారిగా అధికారులు, సిబ్బంది విద్యుత్ సామాగ్రి, వెంటతీసుకుని పనులుచేస్తున్నారు స్తంబాలు వేసెప్రాంతాల్లో ట్రాక్టర్లతో కందకాలు తీసి అందులో స్తంబాలు వేస్తూ ఒకటీము,,మరొకటేము తీగెలు నిగ్గుతు పోతుంటారు. ఆర్టీస వైజంచ్షన్,, జంపన్నవాగు, నార్లాపురం చింతలక్రాస్ ,,గద్దెలచుట్టు, చిలకలగుట్ట,,భక్తులు విడిదిచేసె ప్రదేశాలను గుర్తించి పనులు చేస్తున్నారు. ఏ క్లస్టర్ కు ఆకాస్టర్ పెద్ద అదికారి అద్వర్యంలో పనులు నడుస్తున్నాయి. వారానికోసారి ఒక ఏరియానుంచి మరొక ఏరియాకు కొత్తూరు, మేడారం విద్యుత్ సబ్ స్టేషన్లనుంచి సరఫరాను అనుసందానం చేయనున్నారు. ఏడు క్లస్టర్లలో ట్రాక్టర్లతో స్తంబాలు వేస్తు లైన్లు వేస్తున్నారు. వారంరోజుల్లో ఒకదశకు రానున్నాయి. వారంరోజులుగా ఈపనుల నడుస్తున్నాయి, గద్దెలనిర్మాణం పనులు అవుతున్నందున కరెంట్ అవసరం ఉంటుంది, అందుకోసమని ,కరెంటుపనులు తొందరగా కావాలని కలెక్టర్ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు, విద్యుత్ శాఖ పనులె ఇంత ముందస్తుగా అవుతు న్నాయంటె అధికారులు కూడ చాకచక్యంగా కదులుతున్నారని తెలుస్తుంది, పనులు ముమ్మరంగా చేస్తెనే డిశంబర్ లొపూర్తయె విదంగా ఉన్నాయి ఈపనుల్లోను మెలకువలు పాటిస్తెనె, నాణ్యమైన సామాగ్రిని ఉపయెగించాలె, ట్రాన్స్ పార్మర్లు కొత్తవి పెట్టాలె ఇందులో ఏదైనగోల్ మాలో చేస్తె ముభైల్ టీమ్ తనిఖీలు కూడ ఉంటాయి. చాలాజాగ్రత్తగా ఆటలమ్మ వెంట ఉన్న డివిజనల్ అధికారులు ఉండాల్సి ఉంటుంది,, గత అనుబవాలను దృష్టిలోపెట్టుకుని పనులుచేయవలసి వస్తుంది,

# పేదలను ఆదుకోవడమె కాంగ్రేసు లక్ష్యం

అద్దరి నారాయణ కుటుంబం పరమార్స,,
అద్దరి కృష్ణ మృతి బాదాకరం
కాంగ్రేసుపార్టీ సీనియర్ నాయ కుడు పల్నాటి సత్యం,,



**మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 15** పేదలను ఆదుకోవడమె కాంగ్రేసు పార్టి లక్ష్యమని సీనియర్ నాయకుడు (మల్లూరు దేవ స్తానం డైరెక్టర్) పల్నాటి సత్యం అన్నారు. మండలం లోని కాటాపురం గ్రామానికి చెందిన అద్దరి ( పల్నాటి) కృష్ణ అకాలమృతి చెందడం అందరిని బాదపెట్టిన సంఘటనగా జరిగిందన్నారు. యువక్తవయస్సులో మృతిచెందడం గ్రామంలో అందరిని కన్నీరు పెట్టించింది కాటాపురంకు చెందిన పల్నాటి, సత్యం మరికొందరు నాయ కులు, యువకులు ఆ కుటుంబాన్ని సందర్సిపరమార్సించారు మృతుడి తల్లిదండ్రులకు బియ్యం ఆర్థకసాయం చేశారు, ఈసందర్భంగా సత్యం మాట్లాడుతు పేదప్రజలను ఆదుకోవడం కాంగ్రేసు పార్టీ ఎల్లవేలల్లో ఆదుకుంటుందన్నారు, ఏ సమస్య అయినా పరిష్కరించి ఆదుకుంటారని తెలిపారు, పేదప్రజలు అధైర్య పడొద్దని తెలిపారు, అబ్బుపుల్లయ్య, అద్దరి (పల్నాటి)మల్లయ్య, బొప్పారపు బాబు, పల్నాటి సాయి, పల్నాటి పెద్దమనిషి సత్యం, పల్నాటిరవి,, మల్లయ్య,, తోటశోభన్,,నరేష్,,

# చిట్యాల లో ఘనంగా మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకలు.

**చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**



మండలంలో ఆదర్శ పాఠశాల, కళాశాల, కాకతీయ హై స్కూల్ లలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితాన్ని అధ్యయనం చేసి, ఆయన ఆశ బాటలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మేకల రమేష్, కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వాణి, జోత్స్న, శివ ప్రసాద్, ఆయేషా, శ్రీలత, కళింపాషా, రామస్వామి, భాస్కర్, సాగర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

# మొబైల్ కంటి శస్త్ర చికిత్స పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 15:**



అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 30, 2025 వరకు, గిరిజన్ భవన్ వద్ద, సంజోష్ ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ లీనిళీగీ, చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కంటి శస్త్ర చికిత్స పోస్టర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ., ఐ.ఏ.ఎస్., ములుగు అదనపు కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీ గోపాలరావు తో కలిసి ఏటూరునాగారం లో మొబైల్ కంటి శస్త్రచికిత్స శిబిర పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సేవా కార్యక్రమాన్ని యాక్టర్ సంజోష్ స్థాపించిన సంజోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ఉపేంద్ర రాచుపల్లి మరియు శ్రీమతి శిల్పా సహకారంతో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ఈ కార్యక్రమం ములుగు జిల్లా పరిసర గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ పూజారి నాగేశ్వర్ రావు , హైకోర్టు అడ్వకేట్ మరియు దిశా లా ఫర్మ్ వ్యవస్థాపకులు కూడా పాల్గొన్నారు.

# ఆర్థిక చేయుతను అందించిన... తుడుం దెబ్బ ,ఆదివాసీ విద్యార్ధి సంఘం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త**



తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన చర్ప అనసూర్య అనారోగ్యతో మృతి చెందారు.ఆ ఆదివాసీ కుంటుంబానికి తుడుం దెబ్బ అండగా ,ఆర్థిక చేయుతను అందించింది. ఆదివాసీ విద్యార్థి సంఘంలో పని చేస్తున్న చర్ప రవి కుటుంబాన్ని అండగా తుడుం దెబ్బ , ఆదివాసి విద్యార్థి సంఘం ఉంటుందని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి తెలిపారు. ఆదివాసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో50 కేజీల బియ్యం,5కేజీల నూనె ఆర్థిక సాయం అందచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటి , మండల అధ్యక్షులు మోకాళ్ల వెంకటేష్ , ఇర్ప ప్రవీణ్ , ధనుసరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుడిని పరామర్శించిన రవీందర్.

**చిట్యాల, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన బి ఆర్ఎస్ నాయకుడు చిలుముల రమణాచారి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. రమణాచారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, కేటీఆర్ యువసేన మండల అధ్యక్షుడు తిరుపతి, నాయకులు పాండ్రాల వీరస్వామి, శేరి రవీందర్, బుర్ర రఘు, పిట్టల రమేష్, చాకలి కిరణ్, రవీందర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఒయాసిస్ అనాధ శరణాలయం కి చేయూతనిచ్చిన డాక్టర్ సుధీర్ కంచర్ల

అక్టోబర్ 15, (ప్రభాతవార్త), హన్మకొండ టౌన్: హనుమకొండలోని ఒయాసిస్ అనాథ శరణాలయం నిర్వహణ మరియు పిల్లలు తమ రోజువారీ విద్యార్థుల అవసరాలను తీర్చే ప్రింటర్ మరమ్మతులు చేయలేకపోవడంతో పిల్లల విద్యలో లోపాలతో బాధపడుతున్నారు. అంతేకాకుండా, కొన్ని వంట పాత్రల కొరత తీవ్రంగా ఉంది, ఇది సకాలంలో ఆహారం తయారు చేయడంలో ఇబ్బందిని కలిగిస్తోంది. లయన్స్ ఆఫ్ క్లబ్ ఆఫ్ హన్మకొండను సంప్రదించినప్పుడు ఈ అవసరమైన వస్తువులను



అందించింది. ఈ వస్తువులకులయన్ డాక్టర్ సుధీర్ కంచర్ల మరియు అతని భార్య లయన్ గోపి శ్రీ రూ. 30 వేలు విలువైన ఈ వస్తువులను విరాళంగా ఇచ్చారు. విరాళాలు అందించిన లైన్స్ క్లబ్ హన్మకొండ వారికి మేనేజ్మెంట్ మరియు పిల్లలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## పోషక మాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త) గర్భిణీలు, బాలింతలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పోషక మాసంను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ లో పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుందన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని



అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్ట్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి, తాహసిల్దార్ జగన్ మోహన్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్ ,శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాల ఉత్సవం

సంపూర్ణంఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ చైర్మన్ వెల్లడి

అక్టోబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మూడు వసంతాలు ముగించుకుని నాలుగవ వసంతంలో అడిగి పెట్టిన శుభ సందర్భంలో ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు ఈ వసంతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మూడు వసంతాల ముగించుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చైర్మన్ మమ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మొయినుద్దీన్ మాట్లాడుతూ. మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగిన అలాంటి సందర్భాల్లో హ్యూమన్ రైట్స్ సభ్యులు న్యాయం జరిగేలా చేయాలని



తెలిపారు. మానవ హక్కుల గురించి తెలంగాణ రాష్ట్రంలో పునరుద్ధరించాలని అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ సంపేట సుధాకర్, జనరల్ సెక్రెటరీ కాసగాని వేణు గౌడ్ , కుమ్మరి సంపత్ కుమార్ ,విక్రమ్ గౌడ్, ప్రెసిడెంట్ విన్నకోట గోవర్ధన్, ఇంచార్జ్ గణిపాక కుమార్, బూర కళ్యాణి, ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

అక్టోబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని అందుకే ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ కి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హనుమకొండ రాంనగర్ లోని ఆయన స్వగృహంలో బుధవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీనేత టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ ప్రెసిడెంట్ భూక్య సాంబయ్య నాయక్, 55వ డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధనకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ జిల్లా కమిటీ నియామకం

ప్రభాత వార్త సుబేదారి:



బుధవారం రోజు హన్మకొండ నయీమ్ నగర్ లో బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్లుగా దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మెలా శోభారాణి, కోఆర్డినేటర్ గా తంగళ్ళపల్లి రమేష్, గాజు యుగేందర్ యాదవ్ లను ఎన్నుకున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. 18న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ఏర్పడ్డ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బస్సులు, ప్రైవేట్ వెహికిల్స్ బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల సాధనకై తమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.




## జయా థియేటర్ రోడ్ లో అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

(పరకాల ప్రభాత వార్త )

పరకాల మున్సిపాలిటీ కేంద్రంలోని జయా థియేటర్ రోడ్ లో కొందరి నిర్లక్ష్యం, మరికొందరికి అవస్థలకు గురిచేస్తున్న పరిస్థితి నెలకొంది. అత్యంత రద్దీతో ఉన్న ఈ రోడ్డులో నిర్లక్ష్యంగా వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపడం కారణంగా ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే భయం వేసే పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై వాహనాలను నిలిపే వారిపై సిబ్బంది ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ప్రధాన కారణం రోడ్డుకు రెండు వైపుల వారి వారి వాహనాలను పార్కు చేయడమే ఈ విషయంలో పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్ కు వచ్చే వాళ్ల పరిస్థితి ఇంకా ఘోరంగా మారింది. వాస్తవ పరిస్థితిని గమనించి తాత్కాలిక ఉపశమనాలకు బదులుగా ఈ రోడ్డులో శాశ్వతంగా సమస్యలు లేని రోడ్డుగా కొనసాగేటట్లు సహకరించాలని పోలీసులను మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి

పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త)



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను కొందరు అడ్డుకున్నం దుకు నిరసన గా ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18 న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను సమిష్టిగా విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి కోరారు. బుధవారం పట్టణంలోని ఎస్ వి జూనియర్ కళాశాలలో బిసి సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ బీసీల న్యాయమైన కోరిక నెరవేర్చడానికి చేస్తున్న ఈ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు ,కుల సంఘాలు, వ్యాపార ,వాణిజ్య సంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9 ను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్ వేయడంతో దానిపై కోర్టు స్టే విధించడం బాధాకరమని అన్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు నోటి కాడి ముద్ద లాగేసినట్లు భావావించాల్సిన పరిస్థితి ఉత్పన్నమైనదని సిరికొండ శ్రీనివాస చారి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రాష్ట్ర నాయకులు ఎద్ద సుధాకర్,బసాని సోమరాజుపటేల్,డా. శివదేవ్, సూత్రపు శివాజీగణేష్ నాయి,సూర సతీష్ పటేల్,అల్లం మధుసూదన్ ముదిరాజ్, మహిళా నాయకులు దుంపేటి యశోద,మోనిక,తూముల అనిత,లక్కం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలి

పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త)

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుకుంటున్న విద్యార్థుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేందుకు 25 సంవత్సరాల క్రితం బెస్ట్ అవైలబుల్ స్కీంను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ప్రస్తుతం స్కీం కింద చదువుకుంటున్న విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులను మూడేండ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రూ. 220 కోట్లు ప్రయివేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. దళిత, గిరిజన, విద్యార్థి సంఘాలు ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా.. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి కల్పించలేకపోతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత, గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, గిరిజన ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు.

# గీసుకొండ MCPI (U) మండల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక, లింగ వివక్షతకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దగ్ధం.

*గీసుకొండ.అక్టోబర్ 15 ప్రభాతవా*

మహారాష్ట్ర ఖితానే ఖిజిల్లా ఖిబివాడి ఖితాలూకా గణేష్ పురిలో లీదిశి। (గీ) ళిలీశి। కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కేంద్ర కమిటీ సమావేశాలు జరిగిన సందర్భంగా అక్టోబర్ 15వ తేదీన దేశవ్యాప్తంగా సామాజిక, లింగ వివక్షతకు వ్యతిరేకంగా దిష్టిబొమ్మ ను దగ్ధం చేసి నిరసన



కార్యక్రమాలు చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. అందులో భాగంగానే గీసుకొండ లో మండల కమిటీ ఆధ్వర్యంలోఖి "దిష్టిబొమ్మ"ను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీబీఐ (గీ) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు ఖిఫాసిస్ట్, మనువాదం బలపడుతుంది. ఇందువలనే సామాజిక అనిచివేత తీవ్రంగా మారుతుంది అన్నారు. ఇందులోభాగమే సుప్రీం కోర్ట్ దిరి।ళి గవాయిపై చెప్పుతో దాడి, హర్యానాలో దళిత ఐపీఎస్ అధికారి సామాజిక వివక్షత కారణంగా చేసుకున్న ఆత్మహత్య, ఆంధ్రప్రదేశ్లో సబ్ ఇన్స్పెక్టర్ విష్ణుమూర్తి ఆత్మహత్య, ఒరిస్సాలో దళిత మహిళ సజీవ దహనం, గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో తెలంగాణ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సామాజిక బహిష్కరణలు, దాడులు, పరువు హత్యల పరంపర సాగుతుంది అని ఈ సంస్కృతిని కేంద్రంలోని ళిళీళీ నియంత్రణలోని బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తున్న తీరు ను దూషిస్తూ మండల కార్యదర్శి దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఖికనకం సంధ్యఖి సహాయ కార్యదర్శి ఖిగూడ సురేష్, గ్రామ కార్యదర్శి పులి చేరి సుధాకర్, చిర సారయ్య, పెండ్యాల మల్లయ్య, ఖలీల్, రంజిత్ మహిళా కమిటీ సభ్యులు ఈక యమున, పెండ్యాల లలిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన

*వరంగల్ క్రైం అక్టోబర్ 15 ప్రభాతవా*

మ్తహిళాపై జరిగే సైబర్ నేరాలపై హన్మకొండలోని కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థినులకు వరంగల్ షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ వరంగల్ సీఐ కే. సుజాత మాట్లాడుతూ మహిళలపై జరిగే నేరాలు, ఘోరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో చేయడానికి అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. అప్రమత్తంగా ఉండడం వలన మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వాట్సాప్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీసేఫ్ ఆప్ ను ఉపయోగించు కోవాలని తెలిపారు. టీసేఫ్ ఆప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ వరంగల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కు ఫిర్యాదు చేయాలనీ కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయు లు షీ టీమ్ నుండి ఎస్.ఐ. యాదగిరి కాన్స్టేబుల్ కే. వంశీ కృష్ణ, ఎండీ. ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## అసంక్రమిత వ్యాధుల నిర్ధారణకు చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి సాంబశివరావు

*వరంగల్ సిటీ అక్టోబర్15 ప్రభాతవా*

జ్తిల్లాలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ చికిత్సలు అందించే ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి సాంబశివరావు అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారులు పల్లెదవఖానా వైద్యధికారులతో ప్రత్యేక



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ ,చికిత్సలు అందించే కార్యక్రమ వివరాలను పోర్టల్ లో అప్డేట్ చేయాలనీ సూచించారు. ఎవరైనా నిరక్ష ్యంల్ల చేసినవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సామ్ ,మామ్ పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించాలని అందుబాటులో లేని వైద్యాన్ని గుర్తించి వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవఖనాలకు పంపాలని సూచించారు. ఈ పోర్టల్ లో ఐసిడిఎస్ డిపార్ట్మెంట్, వైద్య ఆరోగ్యశాఖ డిపార్ట్మెంట్ సమన్వయంతో పనిచేసి ఫలితాలను అప్డేట్ చేయాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరము ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సేవలందిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్ ,డాక్టర్ ఆచార్య, వైద్యాధికారులు, పల్లెదావఖనా డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## పిఆర్సి ని ప్రకటించి బిల్లులు చెల్లించాలి

### ఉపాధ్యాయుల శిక్షణలను నిలిపివేయాలి:

### టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి

*భీమదేవరపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయుల పిఆర్సీ ప్రకటించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం రోజున తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పిఆర్సి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రభుత్వం నేటికీ నిర్ణయం చేయకపోవడం సరైనది కాదని అన్నారు. పెండింగ్లో ఉన్న డీఎలను విడుదల చేసి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ధ్వజం మెత్తారు. ఎన్జీవోల పేరు మీద ఉపాధ్యాయ శిక్షణను వెంటనే పాఠశాలకు ఉపాధ్యాయులను దూరం చేయవద్దని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమ్మె కాలము జీవితాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవోలో కార్యకర్త కోల్పోయిన ఉపాధ్యాయులందరికీ బదిలీకి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చందుపట్ల రాజేందర్ చంద్రగిరి లక్ష్మయ్య మండల శాఖ ప్రధాన బాధ్యులు కాలేసి కొమురయ్య ప్రతాప్ అనిల్, కొత్తపెల్లి ముల్కనూర్ ముత్తారం కొత్తకొండ గట్టు నరసింహపూర్ మల్లారం ముస్తాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు






## రైతులకు పనిముట్ల కేటాయింపు

*భీమదేవరపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంత్రికరణ పథకం కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు కేటాయించినట్లు మండల ఏవో పద్మ తెలిపారు. బుధవారం రోజున ఈవో పద్మ తెలిపిన వివరాల ప్రకారం మండల రైతులకు యాంత్రీకరణ పథకం కింద ఈ సంవత్సరం రోటోవేటర్ , చేతిపంపులు, తైవాన్ పంపులు, సీడ్ ఫర్టిలైజర్ పంప్స్, పవర్ లీడర్ బ్రష్ కట్టర్ పవర్ టిల్లర్ గడ్డి కట్టలు చుట్టే యంత్రం సబ్సిడీలో మండలానికి కేటాయించడం జరిగిందని యువ తెలిపారు.

## 15 వ ఫైనాన్స్ నిధుల అభివృద్ధిపై సమీక్ష

### వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

*వరంగల్ సిటీ అక్టోబర్ 15 ప్రభాతవా*

15 వ ఫైనాన్స్ నిధుల కు చెందిన అభివృద్ధి పనుల పురోగతితో పాటు ప్లానిటోరియం పునరుద్ధరణ పనుల గురించి బల్దియా ప్రధాన కార్యాలయం



మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అకౌంట్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ సమీక్ష సమావేశంలో పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ అకౌంట్స్ అధికారి శివ లింగం జే ఏ ఓ సరిత ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు మహేందర్ డి ఈ లు కార్తీక్ రెడ్డి రోజా రాణి రాగి శ్రీకాంత్ ఏ ఈ సౌజన్య పాల్గొన్నారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

*భీమదేవరపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

వంగరలో విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రోజున మాజీ ప్రధాని పీవీ స్వగ్రామ వంగరలో



పీవీ రంగారావు మెమోరియల్ గురుకులం పాఠశాలలో విద్యార్థులకు" ప్రతి నేర్చుకున్న చేయి ఒక ప్రాణానికి రక్షణకి"అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వంగర ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రుబీనా డాక్టర్ రెహమాన్ విద్యార్థులకు ప్రాణాల రక్షి ంచే అత్యవసర పద్ధతి అయిన సిపిఆర్ పై అవగాహన హ్యాండ్సమ్ ట్రైనింగ్ కార్యక్రమం ద్వారా కల్పించి విజయవంతంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆఫ్రీనా సూపర్వైజర్ మోహన్ విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లో మెరిసిన మైనార్టీవిద్యార్థి కార్తీక్

*జనగామ టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లో రాణించి బంగారుపతకాన్ని సాధించిన జనగామ జిల్లా మైనార్టీ విద్యార్థి బి.కార్తిక్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అభినందించారు. జనగామ జిల్లాకేంద్రంలోని టీఎంఆర్ఐఇఎస్ జూనియర్ కళాశాల బాలుర-1 ద్వితీయసంవత్సరం



చదువుతున్న విద్యార్థి బి.కార్తిక్ రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లో రాణించి బంగారు పతకాన్ని సాధించడంపట్ల బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అభినందనలు తెలియచేసి ప్రశంసా పత్రం అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని తెలియచేశారు. క్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థి కార్తిక్‌తోపాటు కళాశాల పీడీ జె.రాజు లను కలెక్టర్ రిజ్వాన్‌బాషా అభినందించారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూఓ డాక్టరన బి.విక్రమ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించాలి

### - జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మురళీధర్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకా వేయించాలని రైతులకు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మురళీధర్‌రావు సూచించారు. బుధవారం జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గోజాతి, గేదజాతి ఏడవ విడత ఉచిత గాలికుంటు వ్యాధినివారణ టీకా కార్యక్రమాన్ని జిల్లాలోని జఫర్‌గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామపంచాయతీవద్ద పశువైద్య అధికారులు ప్రారంభించారు.మొదటిరోజు



23క్యాంపులు నిర్వహించి 522రైతులకు సంబంధించిన 5,748 పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా పశువైద్యశాఖ అధికారి మాట్లాడుతూ బుధవారం నవంబర్ 14వ తేదీరకు నెలరోజులపాటు ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు.నాలుగు నెలలు నిండిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధిసోకకుండా నివారణకు టీకా వేయించాలన్నారు.పశువులకు ఈ వ్యాధి సోకకుండా సంవత్సరంలో రెండుసార్లు అనగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. అంతేగాక వేయించినట్లుగా పశువులకు ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి పశువులకు సోకినట్లయితే ఉత్పత్తి, పునరుత్పత్తి నిలిచిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతారని, పశువులలో పాలఉత్పత్తి తగ్గుతుందని, కాలిలో పుండ్లు ఏర్పడి వ్యవసాయ పనులకు సహకరించవని తెలియజేశారు.2030 వరకు ఈ గాలికుంటు వ్యాధిని పశువులలో సమూలంగా పారద్రోలేందుకు, రైతాంగం సహకరించాలని, జంతు సంబంధిత ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ఎగుమతితో మంచి ధరపలకటం ఉంటున్నందున రైతులు అమూల్యమైన పశుసంపద కాపాడుకునేందుకు ఈ సువర్ణ అవకాశం తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ దేవేందర్, పశు వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సీసీరోడ్లు.. మౌళికసదుపాయాలు కల్పించాలని ధర్నా

*జనగామ టౌన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కోసం తమ ఇండ్ల స్థలాలు త్యాగంచేసిన ఏసిరెడ్డి నగర్ వాసులను విస్మరిస్తున్నారని, తక్షణమే సీసీరోడ్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మౌళిక వసతులు కల్పించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు ఏసిరెడ్డినగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మున్సిపల్ పౌరసేవలు




కల్పించాలని డిమాండ్‌చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈధర్నాకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతు జనగామ జిల్లాకోసం పోరాడిన వారిలో నాటి ఏసినగర్ గుడిసెవాసులు ముందువరుసలో ఉన్నారని, అలాగే జిల్లా ఏర్పడ్డాక ప్రజలందరి కోసం అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు యువజనసంఘాలు కోరికమేరకు ఇండ్ల స్థలాలు త్యాగంచేసిన వారికి జనగామ పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో డబల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించారు. అక్కడ సరైన వసతులులేక అంతర్గత సిసిరోడ్లు డ్రైనేజీలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే మురుగునీరు ఇండ్ల మధ్య నిలిచి దోమలు, ఈగలతో రోగాల బారిన ప్రజలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏసిరెడ్డినగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి మోడల్ కాలనీగా పట్టణంలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి కి డిమాండ్లతో కూడిన మెమోరాడం ఇచ్చారు. ఈ ధర్నాకు రెండవ వార్డు మాజీకౌన్సిలర్ బికోజు అనిత మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, విజయేందర్ బిట్ల గణేష్, గంగాపురం మహేందర్, పట్టణ కమిటీ బూడిది ప్రశాంత్, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, బిక్షపతి, బూడిద శ్రీకాంత్, రాములు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ స్నేహితుల ఆపన్నహస్తం

*తరిగొప్పుల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండల పరిధిలోని బొత్తలపర్రె గ్రామానికి చెందిన జెరుపుల రంగా అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుని కుమార్తె పూర్ణిమ పూర్వ విద్యార్థి స్నేహితులు స్నేహంకోసం పౌండేషన్ ద్వారా కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయంను బుధవారం అందజేశారు. పౌండేషన్ సభ్యుల సహాయ సహకారానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అంకం రాజు, మంచినీళ్ల హరి ప్రసాద్, జాడో శ్రీను, సంపత్, ఏదునూరి వేణు, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## చెడగొట్టు వాన... రైతన్నలు ఆగం..!

### - వరదలై పారిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం!!

*బచ్చన్నపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

అకాలవర్షం బచ్చన్నపేట మండలంలోని రైతులను ఆగం చేసింది........ కురిసిన వాన అపారనష్టం మిగిల్చింది....... దీంతో వరిపైర్లు నేలకొరిగాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం వాననీటితో కొట్టుకుపోయింది..... బచ్చన్నపేట మండలంలో కట్కూర్, విఎస్ఆర్‌నగర్, తమ్మడిపల్లి, లక్ష్మాపూర్, బండనాగారం, కొడవటూరు గ్రామాలలో బుధవారం కురిసిన భారీ వర్షానికి రైతులు ఆరుకాలాలు కష్టపడి పండించిన పంట పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో భారీవర్షానికి ధాన్యం కండ్లముందే కొట్టుకుపోయింది. సర్కారు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో కొనుగోలు కేంద్రాలవద్ద ఆరబోసిన ధాన్యం వరదపాలైంది. ఆరుగాలం కష్టించి కాపాడుకుంటూ చేతికొచ్చిన పంట నీటముగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు.





# జనగామ వార్త

## ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*కొడకండ్ల, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల



మండలంలోని కొడకండ్ల, రామవరం గ్రామాల్లో ఇందిరాకాంతి పథకం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులు పండించిన పంటను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలని, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే, ప్రతి కొనుగోలుకేంద్రం వద్ద తూకాలు, తేమశాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సహకార సంఘం అధ్యక్షులు, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, ఐకెపి ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పూటకోపార్టీ మారే మాసపేట రవీందర్‌రెడ్డి..!

*బచ్చన్నపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త :*

పబ్బంగడపడం కోసం పదవి వ్యామోహంపై పూటకో పార్టీమారే మాసాపేట రవీందర్‌రెడ్డి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడిని విమర్శించేస్థాయి కాదని, పద్ధతి మార్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసే గొప్పవ్యక్తి అని, నిబద్ధత కలిగిన మహానాయకుడు



జనగామ ప్రజలకోసం తన సొంతహాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తున్న నాయకున్ని పట్టుకొని ఎందుకు పనికిరాని మాసపేట రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి విమర్శించడం విడ్డురమన్నారు. పదవి వ్యామోహంతో మాసాపేట రవీందర్‌రెడ్డి పూటకు పార్టీ మారుస్తూ పబ్బం కడుతు మా ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని, తక్షణమే ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ముందుగా ప్రజలకు సేవ చేయడం నేర్చుకొని ఒకేపార్టీలో నిలకడగా ఉండడం నేర్చుకోవాలని హితవుపలికారు.

# బీసీ బిల్లును పార్లమెంట్‌లో చట్టం చేసి రక్షణ కల్పించాలి

## -టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్



నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తు రాష్ట్ర అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మాణాన్ని పటిష్టంగా అమలు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్‌లో చట్టం చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించాలని టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఏకాభిప్రాయానికి రాజ్యాంగ పరమైన అడ్డంకులు ఉన్నాయని సుప్రీం కోర్టు ముందు ఈ తీర్మాణం చెల్లుబాటు కాదనే వాదన జరుగుతుందని కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఈ బిల్లును ఊతం కల్పిస్తూ తెలంగాణలో తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్‌ల జీవోకు స్టే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోకుండా ప్రజా బాహుల్యానికి న్యాయం జరిగే విధంగా రాజ్యాంగం కల్పించాల్సిన రక్షణలు ఎలా ఉండాలి అనే దానిపై విపరీతంగా చర్చ జరుగుతుందన్నారు. అందులో భాగంగానే 9వ షెడ్యూల్ గూర్చి చర్చ జరుగుతుందన్నారు. బీసీల రక్షణ కోసం ఈ బిల్లు అమలు చేయాల్సిన అవసరం ఉందని తక్షణమే కేంద్రం ఈ బిల్లును చట్టం చేయాలన్నారు. ఈ నెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర బంద్‌కు టిజెఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఇందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుంటి రామచందర్, బొనగాని రవీందర్, షేక్ జావిద్, ఎలిశాల రాజేష్, సాంబరాజు మల్లేషం, సోల్తి సాయికుమార్, రామగిరి మాధవి, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో గమ్యంవైపు సాగాలి



నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

విద్యార్థునిలు ఆత్మవిశ్వాసంతో నిరంతర కృషితో తాము నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకోవాలని మోటివ్షనల్ స్పీకర్, సైకాలాజిస్ట్ కజాంపురం దామోదర్ అన్నారు. బుధవారం నర్సంపేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారు ఏర్పాటు చేసిన సామజిక సంస్కార విద్యావికాస ప్రేరణ కార్యక్రమంలో దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ స్థాయి అత్యంత కీలకమైనదని, అనేక ఉద్వేగాలతో సాగే దశలో తమ ఆలోచనలను ఉన్నత స్థితివైపు మరల్చాలని అన్నారు. లోచనలు ఉన్నతంగా ఉన్నపుడే భవిష్యత్తు ఉన్నంతంగా ఉంటుందని, అందుకుకోసం సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకొచ్చిన అనేకమంది గొప్ప గొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను అధ్యయనం చేసి, ప్రేరణ పొందాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని తమకిష్టమైన రంగంలో ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని తదనుగుణంగా కృషిచేయాలనీ అన్నారు. ముఖ్యంగా తమ దైనందిన అలవాట్లను గమ్యానికనుగుణంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. సువర్ణ. మహిళాసంఘ ప్రతినిధి గుర్రం అరుణ, నర్సంపేట వినియోగదారులమండలి ప్రతినిదులు పెరుమాండ్ల కుమార్ రెడ్డి, పెండ్యాల సురేందర్, కళాశాల లెక్చరర్స్ ఎన్. సోమనారాయణ, కె. మణిపాల్ రెడ్డి, ఎమ్. చంద్రకళ, డి. రజిత, ఎమ్. సుస్మిత, సి. హెచ్ రమేష్, సి. హెచ్. చంద్రకళ ఆర్. వెంకట్ రెడ్డి విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బ్యాటరీ దొంగలు అరెస్టు



నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

డివిజన్‌లో ఇటీవల వరుసగా జరుగుతున్న బ్యాటరీ దొంగతనాలను కనిపెట్టిన పోలీసులు అందుకు నిందితులైన పలువురు దొంగలను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి బుధవారం వివరాలు వెల్లడించారు. పాలకుర్తికి చెందిన గుంజె సంపత్, ప్రశాంత్, జఫర్‌గడ్‌కు చెందిన మహేష్, బోసు సాంబరాజు అనే నలుగురు వ్యక్తులు గ్రూప్‌గా ఏర్పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే దురాషతో రాత్రి వేళల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్‌లకు భిగించిన బ్యాటరీలు దొంగతనం చేయాలని ఓ పథకం పన్ని ఇందుకు ఓ ఆటోను కిరాయికి మాట్లాడుకొని గత కొన్ని రోజు నుంచి నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, ఇటుకాలపల్లి, ఆకులతండా, బాంజిపేట, రాజేశ్వర్‌రావుపల్లి, బోజ్యానాయక్‌తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం గ్రామాలతో పాటు ఖానాపురం మండలంతో పాటు దబ్బీర్‌పేట పాఠశాల, చెన్నారావుపేటలో కూడా దొంగతనాలకు పాల్పడ్డట్లు తెలిపారు. వీరి నుంచి 38 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ రూ. 2లక్షల25వేలు ఉంటుందని తెలిపారు. స్థానిక ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో పోలిసులు ఆయా గ్రామాల్లో జరిగిన దొంగతనాలపై సీసీ కెమెరాల్లో అనుమానస్పద వ్యక్తులను గుర్తించి వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఇందుకు పోలిసులను అభినందించి రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రఘుపతిరెడ్డి, ఎస్ఐలు అరుణ్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల ఆమోదం కోసం పోరాడుదాం




నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం అసెంబ్లీలో చేసిన స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి నెలలు గడుస్తున్నా మోడీ ప్రభుత్వం బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నదనీ పంజాల రమేష్ అన్నారు. మోడీ నిరక్ష య వైఖరికి నిరసనగా సిపిఐ బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర సమితిల పిలుపుమేరకు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి నర్సంపేట అమరవీరుల స్తూపం దగ్గర సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమారస్వామి అక్క పెల్లి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, గుంపెల్లి మునీశ్వర్ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు, అయిత యాకయ్య సిపిఐ మండల కార్యదర్శి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవితలు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు సాధించాంతవరకు బీసీ కులాలన్నీ రాజకీయాలకతీతంగా ఉద్యమించాలన్నారు ఈ నెల 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతును ఇస్తున్నామన్నారు .ఈబందుకు వ్యాపార వాణిజ్య వర్గాలు, ఉద్యోగులు , మేధావులు, యువకులు సంపూర్ణంగా సహకరించి బీసీలకు రిజర్వేషన్లు దక్కడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## బీసీలను అనిచివేస్తే తీవ్ర పరిణామాలు



దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

జనాబలో అధిక శాతం ఉన్న బీసీ కులస్తులను అణిచివేసేందుకు కుట్రలు జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావి, వరంగల్, నర్సంపేట ప్రధాన రహదారిపై బీసీ సంఘం నాయకులు బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్‌ల అమలు చేయాలన్నారు. రిజర్వేషన్లు అందుకునేందుకు కొంత మంది అగ్ర కుల నాయకులు కుట్ర పన్నుతున్నారన్నారు. సామాజిక న్యాయం లభించేందుకు తాము ఉద్యమాలు చేస్తున్నామన్నారు. శాంతియుతంగా రాజ్యాంగ ప్రకారం తమకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ నెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జిల్లా నాయకులు కోరె రాజేష్, డ్యాగం శివాజీ, పొన్నాల మైపాల్, ముకిడె శ్రీకాంత్, బండారి ఉదయ్‌కుమార్, నన్న రాజు, బండారి ప్రకాష్, ముత్యాల స్వామి, బండారి రమేష్, కోండ్రోజు చంద్రమౌళి, మేర్గు కట్టమల్లు, పాలడుగుల రాజేందర్, గుండెకారి నర్సింగరావు, బోనగిరి కమలాకర్, ఇజ్జగిరి నరేష్, లకిడె రాజు, బుర్గుల రాజబాబు, ఎలిషోజు శ్రీనివాసచారి, ఇజ్జగిరి నాగరాజు, నల్ల రవీందర్, గంగుల రవీందర్, మేరుగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి



దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

పశు సంపదను పెంపొందించుకోవాలని పశువైద్యాధికారి సోమ శేఖర్ అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో బుధవారం గేదెలకు గాలికుంటు టీకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రైతులకు పశువులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివ, కుమారస్వామి, రైతులు పాల్గొన్నారు.

## జాగృతి పాఠశాలలో అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

భారత మాజీ రాష్ట్ర పతి స్వర్గీయ డా. అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలాం దేశ సమగ్రత అభివృద్ధి శాస్త్ర సాంకేతిక రంగాల్లో చేసిన సేవలను కొనియాడుతూ విద్యార్థులకు ఆయన యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గోదాదేవి తదితరులు ఉన్నారు.

# బుగులోని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు



**రేగొండ,అక్టోబర్ 15 ప్రభాతవార్త :** బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జాతరలో జరిగే అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడారు. మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో ఉన్న కొండలపై స్వయంభుగా వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారు నియోజకవర్గ ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్నారని అన్నారు. ప్రతి యేడు నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి 5 రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని జాతరకు లక్షలాది మంది తరలి వస్తారని వారికి జాతరలో అన్ని సౌకర్యాలు కల్పించేలా రు.5.50 కోట్లతో జగ్గయ్యపేట నుండి బుగులోని జాతర, తిరుమలగిరి నుండి బుగులోని జాతర, పాండవుల గుట్ట నుండి బుగులోని జాతర వరకు రోడ్డు నిర్మాణాలు చేపట్టామని ఫారెస్ట్ అధికారులతో పాండవుల గుట్ట నుండి జాతర రోడ్డుకు కొంత ఇబ్బందులు కలిగిన త్వరలోనే ఆ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే జాతరలో రూ.2 కోట్లతో స్నానాల గుండం, మంచినీటి బావి, కొండపైకి మెట్ల వెడల్పు, భక్తులకు విశ్రాంతి గది, కళ్యాణ మండపం, కళ్యాణ కట్ట, మహిళల స్నానపు గదులు, మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా, స్తంభం చెట్టు చుట్టూ సీసీ, గండ దీపం పైకి 30 మీటర్ల మెట్లు,తదితర అభివృద్ధి పనులు ఈ జాతరకు పూర్తయ్యేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. జాతరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి,తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి,జాతర అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కట్ల మధుసూదన్ రెడ్డి, ఆకుతోట తిరుపతి,ధర్మకర్త మామిడాల సందీప్, తిరుమలగిరి గ్రామ శాఖ నాయకులు మంతెపూరి తిరుపతి,అశోక్,సిరంగి సతీష్, పాల్గొన్నారు.

## మాత శిశు మరణాల నివారణకు పోశాకార లోపాన్ని నియంత్రించాలి.

ఐసిడిఎస్ జిల్లా ఇన్ ఛార్జ్ మల్లేశ్వరి...

ఎలేటి రామయ్య పల్లి లో ఆకట్టుకున్న పోషణ మాస ఉత్సవాలు.



**చిట్యాల, అక్టోబర్15 ప్రభాతవార్త:** మాతా శిశు మరణాల నియంత్రణ కోసం పోషకార లోపాన్ని సవరించాలని ఐసిడిఎస్ జిల్లా ఇన్ ఛార్జ్ అధికారి మల్లేశ్వరి అన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఏలేటి రామయ్య పల్లి లో అంగన్ వాడి టీచర్ కట్కూరి ప్రతిభ ఆధ్వర్యంలో నిర్వహించిన మాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ జిల్లా అధికారి ని మల్లేశ్వరి హాజరు కాగా, అతిథులుగా సూపర్ వైజర్ జయప్రద, ఏపీఎం రాజేందర్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ లు హాజరయ్యారు. పోషకాహార లోపాన్ని, రక్తహీనతను, మాతృ శిశు మరణాలను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాల బాలికలకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలను నిర్వహించి, పోషకాహార ఆకుకూరలపై, వివిధ రకాల పనులపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా అధికారిని మల్లేశ్వరి తెలిపారు. కూరగాయల సాగులో కృత్రిమ ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువుల ఎరువుల ద్వారా సేద్యం చేయాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం, విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఏ రంగంలోనైనా రాణించవచ్చని పునరుద్ఘాటించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతి నెల వైద్య పరీక్షలు చేసుకొని, ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలలో కిషోర ఆ బాల బాలికలకు బరువు, ఎత్తు లు తప్పనిసరిగా నమోదు చేసి, వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా టీచర్ ప్రతిభ ప్రదర్శించిన ఆకుకూరలు, కూరగాయలు, ఇతర కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చక్రపాణి, అంగన్ వాడి టీచర్లు శారద, వెంకటరమణ, రజిత, జ్యోతి, కవిత, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్లీడర్ బొట్ల సుధాకర్ కు సన్మానం

రేగొండ అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన బొట్ల సుధాకర్ ను మండల కేంద్రంలోని తన స్వగృహంలో తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సన్మానించారు. పేదరికం నుండి ఇంత ఎత్తుకు ఎదిగిన బొట్ల సుధాకర్ వారు అభినందించారు. మరిన్ని పదవులు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ భైరపాక జయకర్, ఆంధ్ర, తెలంగాణ మాదిగ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకుందరావు, ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లావుడియా సిద్దు నాయక్, హనుమకొండ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్స్ డిమాండ్స్ నెరవేర్చాలి



**భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త** ఎస్టి హాస్టల్స్ లో పనిచేస్తున్న వర్కర్స్ న్యాయమైన డిమాండ్స్ ని వెంటనే ప్రభుత్వం నెర వేర్చాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారుజిల్లా కేంద్రంలోని ఎస్ఎంహెచ్ హాస్టల్ విద్యార్థులతో కలిసి హాస్టల్ వర్కర్స్ మద్దతుగా మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 33 రోజులుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తామంటే కనీసం ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. ఐటీడీఏ ఆఫీస్ లో పడుకుంటూ ప్రతి పూల వాతావరణం లో అనేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వానికి చలనం రావట్లేదన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం ఇస్తున్న వేతనాలను కోత విధించడమే కాకుండా ఎనిమిది నెలలుగా వారి జీతాలను బకాయి పెట్టి వారిని ఆవేదనకు గురిచేయడం సరైనది కాదని వారు మండిపడ్డారు. హాస్టల్ వర్కర్స్ నిరవధిక దీక్షలోకి వెళ్లిన కారణంగా విద్యార్థులే వంట మనుషులుగా మారాల్సిన దుస్థితి దాపరించిందని, ఈ ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని వారు విమర్శించారు, వెంటనే హాస్టల్స్ వర్కర్స్ యొక్క న్యాయమైన డిమాండ్స్ ని నెరవేర్చి, విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను పెద్ద సంఖ్యలో తరలించి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోదాం చిన్న రాజేందర్, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## క్రికెట్ క్రీడాకారులకు క్రీడ దుస్తుల పంపిణీ

చిట్యాల, అక్టోబర్15 ప్రభాతవార్త :



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామ క్రికెట్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య, గ్రామానికి చెందిన పంచిక మహేష్, మాజీ సర్పంచ్ పోలవేణ పోచాలు లు టీ షర్టు, బ్యాట్లు పంపిణీ చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమకు క్రీడా సామాగ్రిని అందించడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆకుల చేరాలు, కటకం ప్రభాకర్, కోమండ్ల నర్సింగం, పంచిక మహేష్, శీలోతు వెంకట్ నాయక్, సదయ్య, మోరే రవీందర్, మారేపల్లి సిద్దు, రత్నం రమేష్, బందెల శ్రీనివాస్, బుర్ర సురేష్, వాసాల ప్రభాకర్, మారేపల్లి వెంకటేష్, మోరే పవన్, ముత్యాల శివ, అజ్మీర శ్రీనివాస్, శ్రీనివాస్, సముద్రాల సముద్రాల వెంకటేష్, దేవేందర్, రాజు, సతీష్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం లేకుండా ఆరోగ్య వంతులుగా ఎదగాలి...

పంచాయితీ కార్యదర్శి తుల్జారాణి

**రేగొండ అక్టోబర్ 15 ప్రభాతవార్త :** చంటి పిల్లలు, గర్భిణీ స్త్రీలు,



బాలింతలు, అంగన్వాడీలో ఇస్తున్న పోషక విలువలతో కూడిన పదార్థాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం లో నిర్వహించడం భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ మండల పరిధి లో రెండవ సెక్టార్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, రేగొండ సెక్టర్ సూపర్వైజర్ సంధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి చిన్నారి, గర్భిణీ, బాలింత, కిషోర బాలికలు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఎదగాలి. మనకు అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు, చిరుధాన్యాలు తింటే శరీరానికి అవసరమైన అన్ని రకాల పోషకాలు అందుతాయి. అలాగే పాలు, గుడ్లు, నువ్వులు, బెల్లం, వేరుశనగ, చెనగ వంటివి తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని వివరించారు.పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు కిశోర బాలికలు సమతుల ఆహారం తీసుకోవాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఇచ్చే ఆకుకూరలు పండ్లు కూరగాయలు పాలు ఎక్కువగా తీసుకోవాలని రక్తహీనత పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని సూచించారు.అనంతరం పోషణ మాసం మహోత్సవంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు..పలువురు అంగన్వాడీ టీచర్స్ పాల్గొని తల్లులకు పోషక ఆహారం పై అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఉమ మహేశ్వరి సుజాత, విమలదేవి నామాల రజిత, ఆయాలు శ్రీలత, సౌందర్య ,రాజేశ్వరి, ఇంద్ర , ఏఎన్ ఎం యాదలక్ష్మి, ఆశ వర్కర్స్ ఆసినా,సుభద్ర, తల్లులు తదితరులు పాల్గొన్నారు..

# ఆర్‌వోబిలో వాహనదారుల నరకయాతన

**-బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతిపత్రం అందజేత**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్15,ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షానికి మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆర్‌వోబిలో నీరు నిల్వడంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్‌సుందర్‌శర్మ, జిల్లా కార్యదర్శి ఇందు భారతిలు అన్నారు. బుధవారం సమస్యను పరిష్కరించాలని మున్సిపాలిటి అధికారి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్‌వోబిలో బురదనీరు చేరడంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పగిలిన పైప్‌లైన్‌తో గుంతలు ఏర్పడి ఎక్కడ కాలు పెడితే ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనతో వాహనాలు నడుపాల్సి వస్తుందన్నారు. ఇటీవల ఒక వ్యక్తి నీటిగుంటలో పడి చేయి విరిగి చికిత్స పొందుతున్నారన్నారు. ఇంతా జరుగుతున్నా సంబందిత అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ మార్గాన ప్రయాణించే ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి శాశ్వత మరామత్తు పనులు చేయాలని లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి, రవియాదవ్, బద్రయ్య, రేష్మ, జనసేన నాయకులు చక్రి, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఇర్సులాపురం హాస్టల్ తనిఖీ చేసిన తహాశీల్దార్

బయ్యారం, అక్టోబర్15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వేత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను మండల తహశీల్దారు నాగరాజు సందర్శించి తనిఖీ చేశారు. వంట సరుకుల నాణ్యత, విద్యార్థుల డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత లేని సరుకులను వంటకు ఉపయోగించవద్దని, నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ మేరకు వంట మనుషులకు పలు సూచనలు చేశారు. వసతి గృహం పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ప్రధానోపా ద్యాయులు శోభన్ బాబు, వార్డెన్ లాలయ్య, ఆర్.ఐ సందీప్‌లు ఉన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ప్రాజెక్టు సీడిపివో ఎల్లమ్మ అన్నారు. బుధవారం మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లు ఆడిటోరియంలో పోషణ మహోత్సవాన్ని నిర్వహించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడిపివో ఎల్లమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాలతో అనేక లాభాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకొని మందులు లేని కూరగాయాలను సాగుచేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. బాలికలు, మహిళలు రక్తహీనత నివారణకు బెల్లం, నువ్వులు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, పల్లిపట్టీలు తీసుకోవాలలన్నారు.



సామూహికంగా అంగన్వాడి టీచర్లచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, పిహెచ్‌సి డాక్టర్ రవి, ఎంపివో సోంలాల్‌నాయక్, ఏసిడిపిఓ తేజ కళ్యాణి, మరిపెడ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ఉషారాణి, పద్మ, శ్రీదేవి, రాణి, సుధ, శ్రీలత, కవిత, ప్రజ్వల, పాకేరా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశం.. కమలాకర్ ఆచరణం

**-గంగమ్మ గుడికి రహదారి మరమ్మత్తు**

చిన్నగూడూరు, అక్టోబర్15,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ఆకేరువాగు ఒడ్డున గంగమ్మగుడి పరిసర ప్రాంతాన్ని కార్తీక పౌర్ణమి రోజు స్నానానికి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మరామత్తు పనులు చేయించారు. ఈ సేవా కార్యక్రమంతో భక్తులు సులభంగా ఆలయానికి చేరుకునే వీలవుతుంది. ప్రజా సమస్యలను అర్థం చేసుకొని చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ మార్గదర్శకత్వంలో కమలాకర్ ముందు నడిచి మరామత్తు పనులు చేయడంతో మండలవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్, కిరణ్, బిక్కునాయక్, రాజు, వీరన్న, కృష్ణ, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి వెంకటనాయక్ ధరఖాస్తు

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్15,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఆయా జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవికి ధరఖాస్తులు చేసుకుంటున్న నేపథ్యంలో బుధవారం టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకటనాయక్ ధరఖాస్తును జిల్లాపార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ కేంద్ర పరిశీలకులు పట్నాయక్, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్‌గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటనాయక్ మాట్లాడుతూ గత 2017నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేసిన యువకులకు, నాయకులకు అవకాశం ఇవ్వాలని రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి ధరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. గత 25సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ మహబూబాబాద్ జిల్లాలో పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకుల పిలుపు మేరకు పార్టీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అప్పగించిన పనులను పూర్తిచేశానన్నారు. అలాగే పార్టీ అధికారంలో లేని గత పదేళ్లలో అనేక నిర్బందాలను ఎదుర్కొని పోలీస్ స్టేషన్‌లలో బైండోవర్ అవుతూ అక్రమ కేసులు బనాయించిన భయపడకుండా పార్టీకోసం అహర్నిశలు కృషిచేశానన్నారు. జిల్లాలో గిరిజన ఆదివాసీలు ఎక్కువగా ఉన్నందున ఆదే వర్గానికి చెందిన నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. నా నియామకానికి జిల్లా, మండల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు దుర్గేష్, మైనార్టీ నాయకులు గఫూర్, పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, కొత్త యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పర్ణశాలల పండుగ

గార్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:



పాప పరిహారమై మానవులు చేసిన పాపాలను తొలగించి సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకే యామవ మెస్సీయ ఈ లోకంలో జన్మించేనని యావె సమాజ ప్రార్థన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. బుధవారం స్థానిక వర్తక సంఘం భవన్‌లో పర్ణశాలల పండుగ ముగింపులో భాగంగా ఆయన మాట్లాడుతూ యామవ మెస్సీయ జన్మదినాన్ని గుర్తుచేసుకొని ఆచరించడమే పర్ణశాల పండుగ అన్నారు. కొంతమంది బైబిల్‌లో లేని పండుగలు, దినాలు, సంఘాలను సృష్టించి మానవ కల్పిత ఆచారాలను గ్రహించక అబద్దాలను బోధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధమైన గ్రంథమైన బైబిల్‌ను ప్రామాణికంగా తీసుకొని క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో సత్యమైన వ్యాఖ్యాన్ని గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పండుగ ఉత్సవంలో వివేక్, మోసే, ప్రశాంత్, పౌలు, ప్రసాద్, జీవరత్నం, జీవన్, యాల్యాద్రి, డేవిడ్, ఏలీయా, సామేలు, దానియేలు, సమూయేల్ రాజ్, హానోక్, హైజక్, వెంకన్న, ఏబెలు, శ్రీకాంత్, అనిత, సునిత, రిబ్కా, రూతు, స్వరూప, సుజాత, కళమ్మ, పుష్పమ్మ, ఏస్తేరు, సౌజన్య, ప్రభావతి, ప్రశాంతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గార్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గార్ల, అక్టోబర్15,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న అక్టోబర్ 15నుండి నవంబర్ 14వరకు ఉచితంగా పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బుద్దారం గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ వి.సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 290పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, చందులాల్, సంజీవ్, లక్ష్మణ్, రైతులు రావూరి వెంకట్రామనర్సయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గంధంపల్లి పశువైద్యశాలలో గాలికుంటు వ్యాది నివారణ టీకాలు

**-పశువైద్యాధికారి బానోత్ లక్ష్మి**

బయ్యారం, అక్టోబర్15,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న అక్టోబర్ 15నుండి నవంబర్ 14వరకు ఉచితంగా పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గంధంపల్లి పశువైద్యశాలలో 172గేదెలకు, 23ఆవులకు టీకాలు వేసినట్లు గంధంపల్లి పశువైద్యాధికారి బానోత్ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలికుంటు వ్యాది అంటువ్యాది అని ఇది పికార్ వైరస్ వలన సోకుతుందని మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ, ఏ, ఎస్‌ఏ-1 స్టైయన్స్ వలన సంభవిస్తుందన్నారు. వ్యాది తీవ్రత ఎక్కువగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా వస్తుందన్నారు. వ్యాది సోకిన పశువులకు శరీర ఉష్ణోగ్రత 104డిగ్రీల నుండి 106కు పెరిగి నిరసించి పోతాయన్నారు. నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడుతాయని సొంగ కార్చుతాయని తద్వారా పాల దిగుబడి గణనీయగా తగ్గుతుందని అన్నారు. వ్యాది సోకిన ఆవు, గేదె పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాలుగు నెలల వయసు దాటిన దూడల నుండి పెద్ద పశువుల వరకు ఏడాదికి రెండు సార్లు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినోద్, గోపాల మిత్ర ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగుల భర్తీ

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్15,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఆరోగ్యమిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్దతిలో నియామకాలు చేపట్టినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాథోడ్ తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఎంఎల్‌హెచ్‌పిలో ముగ్గురిని, ఎస్‌సిడి స్టాఫ్ నర్సులు ఎనిమిది మంది, ఎంహెచ్ఎస్ స్టాఫ్ నర్సు ఇద్దరికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, ఎంపికైన అభ్యర్థులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశీలన బృందాల ఏర్పాటును విరమించుకోవాలి....

తొర్రూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసేందుకు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసే తనిఖీ బృందాలను విరమించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ మానుకోట జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్ కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల అధ్యక్షులు నాగమల్లయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యను బోధించవలసి ఉండగా పాఠశాలల తనిఖీ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 168 బృందాలను ఏర్పాటు చేయడం వలన 1473 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బడికి దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశీలనాధికారులు విద్యాధికారులు ఉపవిద్యాధికారులు జిల్లా శాఖ అధికారులు శాశ్వత ప్రతిపాదికన నియమించకపోవడం వలన పాఠశాలల పరిశీలన రోజుకు తగ్గిపోతున్నదని శాశ్వత ప్రతిపాదికన నిర్మించవలసిన స్థితిలో పాఠశాలల పరిశీలన బృందాల పేరుతో పని చేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసేటువంటి ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి లేదని,ఈ బృందాలతో కూడా పైరవీలకు అధికారులకు అనుకూలంగా ఉండే ఉపాధ్యాయులకు అవకాశం ఇచ్చే పరిస్థితులు కూడా ఉన్నాయని, ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు తనిఖీ బృందాల్లో పనిచేయడానికి వెళుతున్నటువంటి వారి స్థానాల్లో మరి కొంతమందిని డిప్యూటేషన్ మీద పంపడం ఇదంతా పాఠశాలలను నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమేనని అన్నారు. ప్రతిరోజు ఏదో ఒక ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేస్తున్నారని అనేక రకాలైనటువంటి ప్రోగ్రాంలో కాంపిటీషన్ తో ర్యాలీలతో పాఠశాలలు సక్రమంగా నడిచే పరిస్థితి కనబడలేదని, ఈ పరిస్థితుల్లో తనకి బృందాలను విరమించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, ఎండి రఫీ, చైతన్య, శంకర్, రాధాదేవి, మల్లయ్య, యాకేందర్, సమత, మహేందర్, మహేష్, పల్లవి ,మమత, విజయ, శోభ తదితరులు పాల్గొన్నారు.



# యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి...

తొర్రూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త

నేటి యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలకపాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు.తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండాలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి ఆధ్వర్యంలో 5వ రోజు ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం శారీరక వ్యాయామ, యోగ కార్యక్రమాలను నెల్లికుదురు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి సహకారంతో నిర్వహించారు. అనంతరం ప్రత్యేక శిబిరాన్ని కేయు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ సందర్శించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలక పాత్ర వహించాలని అన్నారు.ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన ఏకైక దేశం భారతదేశం అని కావున భారతదేశం ఇతర దేశాలతో పోటీ పడడానికి యువత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని వాలంటీర్లకు సూచించారు. మత్తు పదార్థాలు,మొబైల్ ఫోన్ వాడకం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని,కావున యువత చెడు మార్గాలను విడిచి సద్గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని కావున యువత అన్ని రంగాలలో ముందున్నప్పుడే మన దేశం అభివృద్ధి మార్గంలో పయనిస్తుందని వాలంటీర్లకు సూచించారు. అనంతరం అడ్వకేట్ అశోక్ సహకారంతో వాలంటీర్లకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన పరిజ్ఞానం కలిగి ఉండడం ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొంటుందని,రాజ్యాంగం మనందరికీ రక్షణగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టాలను తెలుసుకొని వాటిని పాటించడం ద్వారా భవిష్యత్తులో చట్టబద్ధమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అలాగే మహిళల హక్కులు, బాలల సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాల నివారణ, వినియోగదారుల హక్కులు వంటి అంశాలపై కూడా వివరంగా చర్చించారు. చట్టాల గురించి అవగాహన కలిగితే మోసపోవడం, అన్యాయం జరగడం వంటి పరిస్థితులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్,మై భారత్ వరంగల్ కన్వీనర్ చింతల అన్వేష్,ఆఫీస్ సిబ్బంది సతీష్, సమత డిగ్రీ కాలేజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తండా హరీష్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యూస్ఫ్, త్రిష, నవ్య, సాగరిక, స్రవంతి, స్పందన, దివ్య, మోనిక తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షుని పోటీలో గుట్టయ్య

నెల్లికుదురు,అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని పోటీలో తనకు అవకాశం కల్పించాలని కోరుతూ పార్టీ ఏఐసిసి పరిశీలకులు పట్నాయక్‌కు పార్టీ పెద్ద సమక్షంలో దరఖాస్తు చేసుకున్నట్లు మండలంలోని నైనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్రకోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ గాలివీస్తున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురొడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిచి పార్టీ జెండాను మండలంలో ఎగురవేసిన నిఖార్సైన కాంగ్రెస్ వాదినన్నారు.2010నుండి పార్టీకి విధేయునిగా ఉంటూ పార్టీతరుపున ప్రజల సమస్యల మీద అనేక ధర్నాలు,రాస్తారోకో వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నామన్నారు.2019లో నైనాల,పార్వతమ్మ ఎంపిటీసి పనిచేస్తూ,ఎంపిటీసి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా,కిసాన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్‌గా ఉంటూ,సూర్యాపేట,జనగామ జిల్లాల ఇంచార్జీగా కిసాన్ కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తున్నామన్నారు.భువనగిరి పార్లమెంట్ లభ్యర్థి గెలుపుకోసం ఆహర్నిశలు శ్రమించామన్నారు.ఈ క్రమంలో ప్రస్తుతం పార్టీ చేపడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని పార్టీ పెద్దల ఆశీస్సులతో తనకు అవకాశం కల్పించాలని,తాను ఎల్లవేళల పార్టీ నాయకులు,కార్యకర్తలకు కలుపుకుని పార్టీ బలోపేతానికి,ముందుకు తీసుకెళ్ళడానికి అవకాశం కల్పిస్తారని ధీమాతో ఉన్నామన్నారు.



# ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ సభ్యులుగా ఆచార్యరాజేందర్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఆచార్య రాజేందర్ కట్ల ప్రతిష్టాత్మక ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఒక సంవత్సరం కాలానికి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్ నగరంలో ఈనెల12, 13తేదీలలో జరిగిన ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్వాహకులు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఆచార్య రాజేందర్ ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్, వరంగల్ చాప్టర్ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.



# తొర్రూరు వార్త

# అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

ఎంఈఓ రామ్మోహన్‌రావు

నరసింహుల పేట అక్టోబర్15 ప్రభాతవార్త

అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్‌రావు అన్నారు బుధవారం మండలంలోని



పడమటి గూడెం గ్రామంలో ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్టులను ఐడి కార్డ్స్ అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవాలని అందరికీ గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ శేఖర్ మురళి వెంకన్న తిరుపతయ్య సీఆర్పి రవి తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు

నరసింహుల పేట అక్టోబర్15 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర నూతనంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన సిబి శివధర్ రెడ్డిని బుధవారం నరసింహుల పేట కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలోని బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు త్వరలో "ఫేస్ రెకగ్నిషన్ అటెన్డెన్స్" అమలుకు తీసుకోని వస్తున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం వెల్లడించారు. నేడు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డితో కమిటీ హాల్‌లో జరిగిన ప్రిన్సిపాల్‌ల సమావేశంలో దీని గురించి చర్చించినట్టు ఆచార్య రామచంద్రం వెల్లడించారు.



# ప్రమాద సంఘటనపై కేసు నమోదు

*కొత్తగూడ, అక్టోబర్ 15, ప్రభాత వార్త*

మండలంలోని పెగడపల్లి శివారులో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. కర్ణగండికి చెందిన బంగారి వెంకటయ్య తన టేకు దుంగలను సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యాప సందీప్ ట్రాలీ లో తరలిస్తుండగా మార్గమధ్యలో పెగడపల్లి గ్రామ శివారులో పెగడపల్లి గ్రామం నుండి దుర్గారం వైపు వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టగా ట్రాలీ బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న బంగారి వెంకటయ్య అక్కడికక్కడే మృతి చెందగా ట్రాలీ డ్రైవర్ సందీప్ కు తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు వినీత్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ ను అతివేగంగా నడుపుతూ ప్రమాదానికి కారకుడైన దుర్గారం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అర్వపల్లి మహేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

*కొత్తగూడ అక్టోబర్ 15 ప్రభాత వార్త :*

మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన ఇటికాల సతీష్ స్వాతి కుమారుడు రితిక్ ఇటీవల బావిలో పడి మృతి చెందగా ఆ నిరుపేద కుటుంబానికి చేగువేరా యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని చేగువేరా యూత్ సభ్యులు శ్రీకాంత్, నరేష్ , రంజిత్ , హరీష్ , సిద్ధూ అందజేశారు

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

*కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవా*

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు.



మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరంఇటీవల వెంకటగిరి గ్రామానికి చెందిన ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుండపునేని పురుషోత్తం రెడ్డి రోడ్డు ప్రమాదంలో రాయపడగా వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో క్రాంతి కుమారి, ఎమ్మార్వో వివేక్ , డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, రావుల మురళీ, దస్రు నాయక్, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాశనలు

*గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టెవాడ సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రాల లబ్దిదారులుగా ఉన్న గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాశన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గూడూరు సిడిపిఓ నిలోఫర్అజ్మీ పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. రక్తహీనత నుండి బయట పడడానికి ప్రతి ఒక్కరు పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. వివిధ పదార్థాలతో తయారు చేసిన పోషకాహార పిండి వంటలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎసిడిపిఓ నీలిమ, సూపర్‌వైజర్ విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# బిసిల రాష్ట్ర బంద్ విజయ వంతం చేయాలి

*కొత్తగూడ, అక్టోబర్ 15, ప్రభాత వార్త*

ఈనెల 18న బీసీల రాష్ట్ర బంద్ ను కొత్తగూడ మండలంలో విజయవంతం చేయాలని జిల్లా బీసీ నాయకులు పెద్ద కాసు కుమారస్వామి, నూకల సురేందర్ లు కోరారు. కొత్తగూడ లో బుధవారం నిర్వహించిన బీసీ జేఏసీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక ఎన్నిక సంస్థల ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలనే డిమాండ్ తో 18న



రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. కాగా మండల కేంద్రంలో బీసీ బంద్ ను విజయవంతం చేస్తామని అన్ని కులాల అధ్యక్ష కార్యదర్శులు ముక్త కంఠంతో మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు బండి మలేష్ , ఈరబోయిన అశోక్, అల్లాడి రాజు, దానం వెంకన్న పటేల్, పడాల నాగేశ్వరావు, కుసుమ రాజాన్ బాబు, గుల్లేపల్లి శ్రీను, పెంతల శ్రీనివాస్, ముదురు మల్లయ్య, దయ్యాల సదానందం, కంచర్ల సత్యం, రాపాక బ్రహ్మచారి, కొలిపాక సధానందం, మల్యాల భిక్షపతి, నాగబెల్లి శోభన్ బాబు, పరకాల సంభయ్య, ఉల్లెంగుల రమేష్, గంగపురం భిక్షపతి, కీర్తి అనిల్, ఆవుల సతీష్, మద్దెబోయిన నర్సింగం, ముదురుకోళ్ల వెంకన్న, వల్లపు రమేష్, శివరాత్రి ఐలుమల్లు, దామర విరస్వామి, మండల బీసీ సీనియర్ నాయకుడు కొమ్మనిబోయిన వేణు, అడ్వకేట్ తాటిపర్తి కుమారస్వామి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం

*కొత్తగూడ, అక్టోబర్ 15, ప్రభాత వార్త*

మండలంలోని ఎంచగూడెం గ్రామంలో వారం రోజుల క్రితం ఇద్దరు



చిన్నారులు బావిలో పడి మృతి చెందిన రితిక్ కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సాయం అందజేశారు. వ ా న ే వ త ా ద ృ క ్ ప ధ ే ం తో స్పందించి రూ. 31674లు బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. బండి రంజిత్ ను గ్రామస్తులు అభినందించారు.

# రాష్ట్ర క్రీడలకు ఎంపికైన దీక్షిత్ కు అభినందన

*కొత్తగూడ అక్టోబర్ 15 ప్రభాత వార్త*

రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని



గుంజేడు గ్రామానికి చెందిన తోలేం భవన్ దిక్షి త్ ఎంపికయ్యాడు. దామ ్ఠరవంచ టి డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దీక్షి త్ రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనపరిచి మండలానికి మంచి గుర్తింపు తేవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో కలాం జయంతి

*గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గూడూరు సిఐ సూర్యప్రకాష్‌తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతం బస్టాండ్ ప్రాంగణంలో సిఐతో కలిసి మొక్కలు నాటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసోసియేషన్ కార్యక్రమాలను అభినందించారు. జయంతి కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముయ్యబోయిన వెంకన్న, ముక్తవరం సత్యనారాయణలతో పాటు ఊకె లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, నూనావత్ వీరన్న, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, పూర్వ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, బీరం వెంకట్‌రెడ్డి, ఐలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, ముంజాల పూర్ణచందర్, భట్టు సారయ్య, గజ్జి మల్లయ్య, ఎస్‌డి కరీం, సిహెచ్ దేవేందర్‌రావు, బాబు, మొగిలి, మహేష్, ఎల్లయ్య, లక్ష్మణ్, వెంకన్న పాల్గొన్నారు.






# ఆరోగ్యకర జీవనశైలి ద్వారా వ్యాధుల నివారణ

*కొత్తగూడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

ఆరోగ్యకరమైన జీవన శైలి ద్వారా వ్యాధులను నివారించవచ్చని అంగన్వాడి సూపర్వైజర్ రామలక్ష్మి ్మ అన్నారు. బుధవారం



మండలంలోని గోపాలపురం, తాటివారం పెల్లి, కార్లాయి, బత్తలపల్లి జీ పీ ల అంగన్వాడి టీచర్లతో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామలక్ష్మి ్మ మాట్లాడుతూ పోషణ మాసంలో పోషకాహారం గురించి అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పోషకాహార లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను నివారించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి హై స్కూల్ హెచ్ఎం సర్యా, అంగన్వాడి టీచర్లు సుభద్ర, ముత్తమ్మ, భారతీ, రేవతి, పార్వతి, పద్మ , సారమ్మ పల్లె దవఖాన ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జయంతి వేడుక

*కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవా*

కేసముద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ అని విద్యార్థులు ఆయనలా తాము కన్న కలలు కూడా నెరవేర్చుకునే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ . దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు



మార్గం లో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు. అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల అక్టోబర్ 15 (ప్రభాత వార్త )*



పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుధవారం హన్మకొండ లోని ఆయన నివాసంలో 17 వ డివిజన్ పరిధిలో అర్హులైన 43 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను రేవూరి ప్రకాష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- ఆలయాల భూములను కాపాడాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోగల అన్ని దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పరిధిలోగల ప్రధాన ఆలయలపైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామ క్రిష్ణారావులతో కలిసి దేవస్థానలచైర్మన్, ఈఓ , రెవిన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో స్టేషన్‌ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సమీక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోగల అన్ని దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు.జీడికల్ రామచంద్రస్వామి ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం, స్టేషన్‌ఘనపూర్ తిరుమలనాథస్వామి ఆలయం, నవాబ్‌పేట కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, జఫర్‌గఢ్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం మొత్తం ఆరు దేవస్థానాలకు సంబంధించి ఆలయల అభివృద్ధిపైన క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు.నవంబర్ 10వ తేదీన జరిగే జీడికల్ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణన్ని పురస్కరించుకొని తగు ఏర్పాట్లు చేయాలన్నారు.సీసీరోడ్ వేయడం, ల్యాండ్ లేవలింగ్, జంగిల్ క్లియరెన్స్, మొక్కలను నాటడం అలాగే ఫెన్సింగ్, సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు తదితర చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.భక్తులు ఉండేందుకు రూమ్‌లను నిర్మించాలన్నారు.భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని,కోదండరామస్వామి గుడిలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపెండ్యాల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంకు సంబంధించి రోడ్, విద్యుత్ సదుపాయాలను కల్పించాలన్నారు.దేవాలయాల భూములు అన్యాక్రాంతం కావద్దని, దేవస్థానం పేరుమీదున్న అన్నిభూముల సర్వే జరిపించి రికార్డులు పక్కాగా ఉండాలని, హద్దులను పెట్టాలని తెలిపారు.

**- ఆలయాల అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తాం..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ఆలయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, అందుకు తగ్గట్టుగా రెవిన్యూపరంగా వేగవంతంగా చర్యలు తీసుకుంటామన్నారు.దేవాలయల భూములను త్వరగా సర్వే చేపిస్తామన్నారు.ఎండోమెంట్ అధికారులతో కో-ఆర్డినేట్ చేసుకొని హద్దులను ఏర్పాటు చేయాలనీ తహసీల్దార్‌లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశం లో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓలు గోపీరామ్, వెంకన్న, స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్, లింగాలఘనపూర్ జఫర్‌గఢ్, రఘునాథపల్లి తహసీల్దార్‌లు, జీడికల్, చిల్పూర్ దేవస్థానం కమిటీ చైర్మన్‌లు, దేవస్థానాల ఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అండర్ 23 అథ్లెటిక్ క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్,కమిషనర్.

.మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం..అథ్లెటిక్ నిర్వాహనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగ నిధులు మంజూరు.

*.ప్రభాతవార్త సుబేదారి*





:గురువారం రోజు అనగా 16 వ తేదీ నుంచి 18 వరకు హనుమకొండ జవహర్ స్టేడియం వేదికగా జరగనున్న అండర్ 23 జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు సూచించారు. మేరకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ,అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు గార్లతో కలిసి పరిశీలించారు.వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వస్తున్న నేపథ్యంలో మంచినీరు,వైద్య మరియు పరిశుభ్రత,లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అథ్లెటిక్ నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.భద్రత పరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ వారు పర్యవేక్షణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్,డిప్యూటీ కమిషనర్ రవీందర్,టీబీవీ రాజిరెడ్డి,నిని రవీందర్,దీని సారంగం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

*అక్టోబర్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి సంక్షేమం కోసం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సుందరయ్య భవన్లో ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సంగాల మొగిలి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.....జిల్లాలో వివిధ రంగాలలో హమాలీ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు రోజుకు 10 నుండి 12 గంటలు ప్రజలకు ప్రభుత్వానికి అనేక రకాలుగా సేవలు చేస్తున్నారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వల్ల శరీరం బంద పారిపోతుంది. నడుములు వంగిపోతున్నాయి. నరాలు చచ్చుపడిపోతున్నాయి. దుమ్ము, ధూళి, గాలి, వెలుతురు లేని గోదాములలో పనిచేయడం వల్ల ఊపిరితిత్తుల జబ్బుల బారిన పడుతున్నారు. పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది హమాలీలు ప్రాణాలు కోల్పోతున్నారు. గాయాలపాలై కాళ్లు చేతులు విరిగి మంచాలకు పరిమితమై వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ప్రభుత్వం కాని, యజమానులు కాని ఎలాంటి సహాయం చేయడం లేదు. తోటి కార్మికులే తోచిన సహాయంతో ఆదుకుంటున్నారు. అధిక బరువులు మోయడం వలన 50 సంవత్సరాలకే ముసలి వారు అవుతున్నారు. కూర్చోవాలన్నా, నిలబడాలన్న నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వానికి హమాలీల పని (ఎగుమతులు దిగుమతులు) ద్వారా కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న, హమాలీల సంక్షేమం కోసం నయా పైసా వీరి సంక్షేమం కోసం ఖర్చు పెట్టకపోవడం అన్యాయం. అందుకే హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ....ఈనెల 26న ఉదయం 10 గంటలకు వెయ్యి స్తంభాల గుడి నుండి అలంకార్ జంక్షన్లోని టీఎన్జీవోస్ భవన్ లో జరిగే హమాలీ కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఈ మహాసభలో భవిష్యత్తులో హమాలీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు రూపకల్పన చేయబోతున్నట్లు ఆయన తెలిపారు, ఈ మహాసభలను జయప్రదం చేయాలని చక్రపాణి హమాలి కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు దాసరి రవీందర్, పాక కుమారస్వామి, మాట్ల ప్రభాకర్, ఐరబోయిన,రమేష్ ఇనుగాల.సుదర్శన్, ల్యాదల విజేందర్, కుమ్మరి రవి, ఇనుగాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో పూర్తి స్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర

**-టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణిలో పూర్తి స్థాయిలో మెడికల్ బోర్డు ఎత్తివేసే కుట్ర జరుగుతుందని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరి ఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో కారుణ్య నియమకాలు ఎత్తి వేసే కుట్రలో భాగంగానే కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించట్లేదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా కారుణ్య నియామకాలు అమలు చేసి, 19వేల మంది డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. ఆనాడు నారా చంద్రబాబు నాయుడుతో కలిసి డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టిన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి జాతీయ సంఘాలు మరోసారి కారుణ్య నియమకాలను పోగొట్టే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఇంటర్వ్యూలు, మెడికల్ పూర్తయిన డిపెండెంట్‌లు 400 మందికి విటిసిలకు పంపడం లేదన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కొందరు కార్మికుల పిల్లలకు నేమ్ రిమూవల్ చేసినా కానీ ఇంటర్వ్యూలు నిర్వహించడం లేదని తెలిపారు. తక్షణమే మెడికల్ బోర్డు నెల నెల నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ అయ్యి ఉద్యోగా కోసం వెయిట్ చేస్తున్న డిపెండెంట్‌లకు ఒకేసారి ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని, విజిలెన్స్ పేరుమీద ఆగిన డిపెండెంట్‌లకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులం దరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# సింగరేణి యాజమాన్యం కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**-ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**


**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి యాజమాన్యం ఓసిపి 1లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, కార్మిక కాలనీల్లో కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో బుధ వారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మి కుల కుటుంబాల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాల్ అద్దె నామమాత్రం ఫీజు పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి మరమ్మతులో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌కు వెంటనే మరమ్మతు చేయాలని, అత్యధిక జనాభా దృష్ట్యా మరో ప్లాంటు నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. ఓసిపి 1 గనిలో పలు సమస్యలు ఉన్న కార్మికులు ఇబ్బందులతో ఉత్పత్తికి సహకరిస్తూ పనిచేస్తున్నప్పటికీ ఎన్నిసార్లు విన్నవించినా గనిలో సమస్యలపై యాజమాన్యం పట్టించుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. వెంటననే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సలీం, గంధం శ్రీనివాస్, రమేష్, చారి, రామచంద్రరావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్‌లోని ఎల్ఎండి కాలనీలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీ ఆవరణలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 19 ఖోఖో పోటీలు నిర్వహించగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సి ఈ సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ అనుష్క వాలీబాల్ లో ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని గేమ్స్ ఇంచార్జి సునీల్ తెలిపారు. విద్యార్థినినీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థిని అభినందిస్తూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జాతీయస్థాయికి ఎదగాలని అభినందిస్తూ సన్మానిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవిలత, దేవేందర్, ప్రభాకర్, విక్రమ్, అర్జున్,హరికృష్ణ, రాజశేఖర్, రాజేందర్, అర్జున్, నిర్మల వంశి, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితమంతా,శాస్త్రవేత్తగా, విద్యావేత్తగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడు,రాష్ట్రపతి పదవికి వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం అధ్యక్షులు జె కే శేఖర్ యాదవ్,కురుమ సంఘం అధ్యక్షులు రాజన్నల ఎల్లయ్య, శేఖర్,మహేష్, నరేష్,రాయమల్లు, రాజిరెడ్డి,గుర్రం లక్ష్మీ నరసయ్య, రాము,అనిల్,తొగరి నరేష్,కల్లేపల్లి లింగయ్య,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి వెంకటనాయక్ ధరఖాస్తు

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ఆయా జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవికి ధరఖాస్తులు చేసుకుంటున్న నేపథ్యంలో బుధవారం టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ధరఖాస్తును జిల్లాపార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసీసీ కేంద్ర పరిశీలకులు పట్నాయక్, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్‌గౌడ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా వెంటక్‌నాయక్ మాట్లాడుతూ గత 2017నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు పనిచేసిన యువకులకు, నాయకులకు అవకాశం ఇవ్వాలని రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి ధరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. గత 25సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ మహబూబాబాద్ జిల్లాలో పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకుల పిలుపు మేరకు పార్టీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అప్పగించిన పనులను పూర్తిచేశానన్నారు. అలాగే పార్టీ అధికారంలో లేని గత పదేళ్లలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని పోలీస్ స్టేషన్‌లలో బైండోవర్ అవుతూ అక్రమ కేసులు బనాయించిన భయపడకుండా పార్టీకోసం ఆహర్నిశలు కృషిచేశానన్నారు. జిల్లాలో గిరిజన ఆదివాసీలు ఎక్కువగా ఉన్నందున అదే వర్గానికి చెందిన నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇప్పించాలని ఈ సందర్భంగా కోరారు. నా నియామకానికి జిల్లా, మండల నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు దుర్గేష్, మైనార్టీ నాయకులు గఫూర్, పట్టణ ఎస్టీసెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, కొత్త యుగందర్ తదితరులు పాల్గొన్నారు.



## రెసిడేన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాల ఏర్పాటు ఎప్పుడు

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:**



తెలంగాణ వ్యాప్తంగా రెసిడేన్షియల్ పాఠశాలకు శాశ్వత భవనాలు లేవని వెంటనే భవనాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ కోరారు. బుధవారం గణపురం బిక్షపతి అధ్యక్షతన రామాస్ ఉర్దూ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రెసిడేన్షియల్ పాఠశాలలో శాశ్వత ఉపాధ్యాయులు లేక అక్కడ కాంట్రాక్ట్, గెస్ట్ టీచర్‌లతో బోధన జరుగుతుందని ఇది సరైన విధానం కాదన్నారు. రెసిడేన్షియల్ పాఠశాలలో సరైన విద్యా విధానాన్ని అమలు చేయాలని, పిల్లలకు సరైన పోషకాహారంతో ఊకడిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు శాస్త్రీయ బద్ధమైన విద్యను అందజేయాలన్నారు. రాష్ట్రంలోని రెసిడేన్షియల్ పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ఇటీవల అద్దెభవనాల యాజమానులు వారికి రావాల్సిన అద్దె సకాలంలో చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**గార్ల,అక్టోబర్15,ప్రభాతవార్త:**

భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కలాం



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థలో, రక్షణ రంగ పరిశోధన సంస్థలో అనేక పదవులును అదిరోహించారన్నారు. ప్రభుత్వం కలాంకు పద్మ విభూషణ్, పద్మభూషణ్, భారతరత్న బిరుదులతో సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు నాగూర్, చార్లీ, పున్నమి చందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, స్వరూపరాణి, అనూష, లావణ్య, అద్యాపకేతర సిబ్బంది పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్15,ప్రభాతవార్త:**

నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నేతాజీ సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాబి 26వ వర్ధంతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా స్థానిక గాదె రుక్మారెడ్డి హైస్కూల్లో వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గాబాబి హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యురాలిగా దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏనలేని కృషిచేశారని కొనియాడారు. ఆదే విధంగా దేశం గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం అని వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివేక్, గంగాధర్, లక్ష్మినారాయణ, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

